జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
అతి తక్కువ ఖర్చుతో
మీ స్నేహితులకు బంధువులకు
దసరా శుభాకాంక్షలు తెలపండి
వివరాలకు
8886022523, 9000621111, 9948725373
సంప్రదించండి

సంపుటి 16 సంచిక 59 విశాఖపట్నం శనివారం 21 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జగన్



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ : ఇంద్రకీలాద్రి దసరా శరన్నవరాత్రుల్లో విశేష పుణ్యదినమైన మూలా నక్షత్రం రోజైన శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సరస్వతి దేవి అవతారంలో ఇంద్రకీలాద్రిపై భక్తులకు దర్శనమిస్తున్న కనకదుర్గమ్మ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి ఇంద్రకీలాద్రి పైకి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చిన రాజ గోపురం వద్ద స్థానాచార్యులు విష్ణు బట్ల శివప్రసాద్ శర్మ పరివేష్ఠం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంప్రదాయ వస్త్రధారణతో పట్టు వస్త్రాల ను, పసుపు కుంకుమలను తలపై పెట్టుకుని అంతరాలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు వేదపండితులు ముఖ్యమంత్రికి. ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ. అందజేశారు. అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలను సమర్పించే ఈ శుభ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తానేటి వనిత, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన అభివృద్ధి శాఖ మంత్రి ఆర్.కే.రోజా, ఎండోమెంట్ స్పెషల్ సీఎస్ ఆర్.కరికల్ వలవెన్, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ,. ఎమ్మెల్యేలు. వెల్లంపల్లి శ్రీనివాసరావు మల్లాది విష్ణు..జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, నగర సీపీ కాంతి రాణా టాటా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో కెఎస్ రామరావు పాల్గొన్నారు.

## పట్టాలెక్కిన తొలి ర్యాపిడ్ఎక్స్ రైలు

### ప్రారంభించిన ప్రధాని మోడి



గాజియాబాద్ (ఉత్తరప్రదేశ్) : భారతదేశంలో ఇప్పటికే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ పేరుతో సెమీ స్పీడ్ రైళ్లు దూసుకెళుతున్నాయి. ఇప్పుడు రీజనల్ ర్యాపిడ్ ఎక్స్ రైళ్లు పట్టాలపై పరుగులు తీయబోతున్నాయి. 'రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్' పేరుతో ప్రాంతీయ రైళ్లను కేంద్ర సర్కార్ అందుబాటులోకి తీసుకువస్తోంది. దీనికి నమో భారత్ గా పేరు పెట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్ స్టేషన్‌లో ఢిల్లీ–గాజియాబాద్–మేరఠ్ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కారిడార్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తొలి ర్యాపిడ్ఎక్స్ రైలుకు ప్రధాని జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపి గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పురి తదితరులు పాల్గొన్నారు. రైలును ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడి అందులో ప్రయాణించారు. స్కూల్ విద్యార్థులు, ర్యాపిడ్ఎక్స్ రైలు సిబ్బందితో ముచ్చటించారు.

గంటకు 180 కి.మీ గరిష్ఠ వేగం...

గంటకు 180 కి.మీ.గరిష్ఠ వేగంతో దూసుకెళ్లేలా తీర్చిదిద్దిన ఈ హై స్పీడ్ రైలులో అధునాతన సదుపాయాలుంటాయి. ఢిల్లీ–గాజియాబాద్– మేరఠ్ మధ్య రూ.30,000 కోట్లతో చేపట్టిన 'ప్రాంతీయ శీఘ్ర రవాణా వ్యవస్థ' (రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్) కారిడార్‌లో సాహిబాబాద్–దుహై డిపో మధ్య ముందుగా 17 కి.మీ. దూరానికి ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది. (మిగతా 2లో..)

## భారత్-కెనడా మధ్య మళ్లీ వేడెక్కిన దౌత్య విభేదాలు..

### మెలానీ ఆరోపణలకు ఇండియా స్ట్రాంగ్ కౌంటర్




న్యూఢిల్లీ: భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన విభేదాలు మళ్లీ వేడెక్కాయి. భారత్‌లో దౌత్య సిబ్బందిని తగ్గించడంపై అధికారిక ప్రకటన చేసిన కెనడా.. న్యూఢిల్లీ అల్టిమేటం అంతర్జాతీయ చట్ట నిబంధనలకు విరుద్ధమంటూ అక్కసు వెళ్లగక్కింది. ఈ ఆరోపణలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ కెనడాకు దీటుగా బదులిచ్చింది. చట్టాలకు అనుగుణంగానే తాము కెనడాకు దౌత్యవేత్తలను తగ్గించుకోవాలని సూచించినట్లు స్పష్టం చేసింది. భారత్‌లోని 41 మంది దౌత్యవేత్తలను వెనక్కి రప్పించామని కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ శుక్రవారం ఉదయం చేసిన అధికారిక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా భారత్‌పై ఆమె మరోసారి ఆరోపణలు చేశారు. 'భారత్‌లో దౌత్య సిబ్బంది సంఖ్యను తగ్గించకపోతే అదనంగా ఉన్న వారికి దౌత్యపరమైన రక్షణలు ఎత్తివేస్తామని ఢిల్లీ అల్టిమేటం ఇచ్చింది. ఇది అసమంజసం, అనూహ్య నిర్ణయం. దౌత్య సంబంధాల కోసం ఏర్పాటు చేసుకున్న వియన్నా ఒప్పందాన్ని ఢిల్లీ ఉల్లంఘించింది' అని మెలానీ ఆరోపించారు. దాంతో భారత విదేశాంగ శాఖ కెనడా ఆరోపణలను తిప్పికొడుతూ శుక్రవారమే ఓ ప్రకటన చేసింది. 'భారత్‌లో దౌత్య సిబ్బంది సంఖ్యపై కెనడా ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలను చూశాం. భారత్‌లో కెనడా దౌత్యవేత్తల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. అంతేగాక మన అంతర్గత వ్యవహారాల్లో వారు తరచూ జోక్యం చేసుకుంటున్నారు. న్యూఢిల్లీ, ఒట్టావా దౌత్య సంబంధాల్లో పరస్పర సమానత్వం ఉండాలని మేం కోరుకుంటున్నాం. దీని గురించి గత నెల రోజులుగా కెనడాతో చర్చలు జరిపాం. వియన్నా ఒప్పందంలోని ఆర్టికల్ 11.1 నిబంధనలకు అనుగుణంగానే దౌత్య సిబ్బంది సంఖ్యలో సమానత్వాన్ని అమలు చేసేందుకు మేం చర్యలు తీసుకున్నాం. సమానత్వ అమలును నిబంధనల ఉల్లంఘనగా చిత్రీకరించే ప్రయత్నాలను మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం' అని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. కాగా, ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ ఇటీవల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇదే సమయంలో భారత అంతర్గత విషయాల్లో కెనడా దౌత్యవేత్తలు అతిగా జోక్యం చేసుకుంటున్నారని ఆరోపిస్తూ.. దౌత్య సిబ్బంది సంఖ్య విషయంలో సమానత్వం పాటించాలని సూచించింది. ఈ క్రమంలోనే భారత్‌లో కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాలని న్యూఢిల్లీ అల్టిమేటం జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే భారత్ నుంచి 41 మంది దౌత్య సిబ్బందిని వెనక్కి రప్పించినట్లు కెనడా తాజాగా అధికారిక ప్రకటన చేసింది. ఆ ప్రకటనకు ఇండియా కౌంటర్ ఇచ్చింది.

## రుషికొండపై మొత్తం నాలుగు బ్లాకులు రెడీ..



విశాఖపట్నం: విశాఖకు ఏపీ సీఎంవో తరలింపునకు జిల్లా యంత్రాంగం కసరత్తులు ముమ్మరం చేసింది. అధికారుల కోసం రుషికొండ చుట్టుపక్కల నివాసాలు, కార్యాలయాల కోసం ఖాళీ భవనాలను వెతికి లిస్టు తయారు చేసింది. ఆ జాబితాను ముగ్గురు సభ్యుల కమిటీకి కూడా అందజేసింది. ఇక రుషికొండపై మొత్తం నాలుగు బ్లాకులు రెడీ అవుతున్నాయి. అవి వేంగి, కళింగ, గజపతి, విజయనగర బ్లాకులు. అవి మొత్తం లక్షా 45 వేల 765 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటాయి. విజయనగరలో సీఎం నివాసం ఉంటారు. కళింగలో సీఎంవో ఏర్పాటు చేస్తారు. అది 7262 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. ఇక వేంగి బ్లాక్ 1821 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. దీనిలో కాన్ఫరెన్స్ హాల్స్, ముఖ్యమైన అతిథులు వచ్చినప్పుడు సీఎం వారిని కలవడం, సీఎంవో అధికారుల మీటింగ్స్ ఇవన్నీ కూడా వేంగిబ్లాక్‌లో జరుగుతాయి. ఇక 690 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గజపతి బ్లాక్ ఉంటుంది. ఇక రుషికొండకు 5 నుంచి 10 కిమీ దూరంలో 88 భవనాలు, ఖాళీ స్థలాలను గుర్తించిన జిల్లా యంత్రాంగం వాటిని గురించిన రిపోర్టును త్రీ మెన్ కమిటీకి ఇచ్చింది. అవి దాదాపు 15 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం ఉంటాయని చెబుతున్నారు. మరోవైపు వైజాగ్ మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఇంకో 10 లక్షల చదరపు అడుగులు భవనాలు, ఖాళీ స్థలాలు రెడీగా ఉన్నాయంటూ జిల్లా యంత్రాంగం ముగ్గురు సభ్యుల కమిటీకి నివేదిక ఇచ్చింది. ఇక అధికారుల నివాసాలకు సంబంధించి (మిగతా 2లో..)


## ఫైబర్‌నెట్ కేసు.. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



న్యూఢిల్లీ, : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ నవంబర్ 9కి వాయిదా పడింది. శుక్రవారం ఉదయం ఈ కేసు జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేది ధర్మాసనం ముందు విచారణకు రాగా.. చంద్రబాబుపై మొత్తం 3 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదయ్యాయని, వాటిలో ఒక కేసుపై సుప్రీంకోర్టులో తీర్పు రిజర్వులో ఉందని ఆయన తరఫు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా తెలిపారు. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ధర్మాసనం.. ఆ తీర్పు వెలువరించే వరకు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేయాలా అంటూ ప్రశ్నించారు. అప్పటి వరకు ఆయన్ను అరెస్టు చేయకుండా కేవలం నోటిమాటగా సీఐడీ హామీ ఇచ్చిందని, అది కొనసాగించాలని లూత్రా కోరారు. విచారణ వాయిదా వేసేందుకు ఇరుపక్షాల న్యాయవాదులు అందుకు అంగీకారం తెలిపారు. తాము దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లోనే ఈ విషయాన్ని ప్రస్తావించామని రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వెల్లడించారు. దసరా సెలవుల అనంతరం నవంబర్ 8కి విచారణ వాయిదా వేస్తున్నట్టుగా ధర్మాసనం తొలుత తెలిపింది. నవంబర్ 9కి వాయిదా వేయాల్సిందిగా సిద్ధార్థ్ లూత్రా ధర్మాసనాన్ని కోరారు. దాంతో ధర్మాసనం కేసు తదుపరి విచారణ నవంబర్ 9కి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది.

## తెలంగాణలో ఏపీ బీపీ..

### సీమాంధ్రుల ఓట్లు కోసం పార్టీల పాట్లు




హైదరాబాద్: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ పార్టీలన్నీ సామాజిక సమీకరణాలపై ఫోకస్ పెట్టాయి. క్యాస్ట్ ఈక్వేషన్లు ఎంత కీలకమో.. ఇప్పుడు తెలంగాణలో సీమాంధ్రుల ఓట్లకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. అందుకే పార్టీలన్నీ ఇప్పుడు సీమాంధ్రుల ఓట్లపై దృష్టి సారించాయి. ఈ వర్గానికి చేరువయ్యేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి. 2014లో సీమాంధ్రులు అత్యధికంగా నివాసం ఉండే నియోజకవర్గాల్లో బీజేపీ– టీడీపీకి అనుకూలంగా ఫలితాలొచ్చాయి. అయితే తర్వాత మారిన పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు అండగా ఉంటూ వచ్చారు. 2018 అసెంబ్లీ ఎన్నికలతో పాటు.. GHMC7ఎన్నికల్లోనూ వారి మద్దతు అధికారపార్టీకే దక్కింది. ఇప్పుడు కూడా తమతోనే ఉన్నారని బలంగా నమ్ముతోంది బీఆర్ఎస్. సీమ ఓటర్లు, ఆంధ్రాఓటర్లు అంటూ ఎవరూ లేరని.. అంతా మా వాళ్లే అంటున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మరోవైపు 2014లో మద్దతుగా నిలిచిన సీమాంధ్రులు ఆ తర్వాత దూరం కావడంపై బీజేపీ దృష్టి సారించింది. నిన్నమొన్నటి దాకా తెలంగానలో పొత్తులు ఉండవని సింగిల్‌గానే పోటీచేస్తామని ప్రకటించిన బీజేపీ అనూహ్యంగా జనసేనతో చర్చలు జరుపుతోంది. ఇటీవల ఢిల్లీలో అమిత్‌షా– లోకేష్ మధ్య జరిగిన సమావేశంలోనూ తెలంగాణ పార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి కూడా ఉండటంతో సీమాంధ్ర ఓటర్లే లక్ష్యంగా బీజేపీ వ్యూహాలు రచిస్తుందన్న చర్చ మొదలైంది. మరోవైపు సీమాంధ్ర ఓటర్లకు గాలం వేసేందుకు కాంగ్రెస్ ద్విముఖ వ్యూహంలో వెళుతోంది. అటు చంద్రబాబు, ఇటు వైఎస్ రాజశేఖరరెడ్డి జపం చేస్తోంది. కమ్మ సామాజికవర్గానికి చెందిన తుమ్మల నాగేశ్వరరావు వంటి నాయకులకు చేర్చుకోవడంతో పాటు.. రేణుకాచౌదరి ఆధ్వర్యంలో కులపెద్దలను ఢిల్లీ తీసుకెళ్లి మరీ పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపేలా చేశారు. కమ్మ సామాజిక వర్గం కాంగ్రెస్‌తోనే ఉందని చెప్పే ప్రయత్నం చేశారు. అటు రెడ్డి సామాజికవర్గానికి ముఖ్యంగా వైఎస్ అభిమానులుగా ఉన్న సీమాంధ్రులకు పార్టీలో ప్రాధాన్యత ఇస్తోంది కాంగ్రెస్ పార్టీ. మొత్తానికి తెలంగాణలో ఉన్న సీమాంధ్రుల ఓట్ల వేటలో పార్టీలు తలమునకలయ్యాయి. మరి సీమాంధ్ర ఓటర్ల మనసులో ఏముందో మరి..!

## సిఎం పదవి కంటే ఏపి ప్రజల భవిష్యత్ ముఖ్యం: పవన్ కల్యాణ్



మంగళగిరి: ఏపీలో జరగబోయే ఎన్నికల్లో కలిసి నడవాలని టీడీపీతో కలసి నడవాలని జనసేనాని పవన్ కల్యాణ్ తన పార్టీ కార్యకర్తలను కోరారు. ఒకట్రెండు చోట్ల ఇబ్బందులు ఉన్నప్పటికీ కలిసి ముందుకెళ్లాలని జనసేన పార్టీ కార్యకర్తకలకు సూచించారు. జనసేన–టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా పనిచేయాలని ఉద్బోధించారు. జనసేన పార్టీలో వివిధ కమిటీల్లో స్థానం పొందిన 16 మందికి పవన్ కళ్యాణ్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో సమస్యలను సరిచేసుకుంటూ ముందుకు వెళదామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన విజయభేరి మోగించాలని, ఆ దిశగానే టీడీపీతో కలిసి వెళుతున్నామని వివరించారు. ఇవాళ తాము సీఎం పదవి కంటే ప్రజల భవిష్యత్తుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. (మిగతా 2లో..)

## పెద్దిపాలెంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించిన గ్రామపెద్దలు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 20:విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం పెద్దపాలెం గ్రామంలో దేవి నవరాత్రుల ను పురస్కరించుకొని భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వ్యాపారవేత్త చిన్న సత్యనారాయణ మరుపిల్ల శ్రీను మాస్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా సుమారు 1000 మందికి అన్నదానం చేశారు కార్యక్రమంలో మరిపెల్ల జ్ఞానేశ్వరరావు తిరుమలేష్, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

## సరస్వతి అమ్మవారి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం



నూజివీడు, అక్టోబర్ 20, (ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్ర బాసరగా ఖ్యాతి పొందిన నూజివీడు పట్టణంలోని శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జగన్మాత జన్మ నక్షత్రం కావడంతో తమ చిన్నారులకు గొప్పగా విద్యాబుద్ధులు లభించాలని ఆకాంక్షిస్తూ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఆంధ్ర బాసరగా బాసిల్లుతున్న సరస్వతి అమ్మవారి ఆలయంలో ఏటా 700 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహిస్తారు. తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ సరస్వతీ మాత ఆశీర్వచనం పొందుతుంటారు. రాష్ట్రంలోని నలుమూలల నుండి ఇక్కడి సరస్వతి ఆలయానికి వచ్చి తమ చిన్నారులకు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసం చేయడం పరిపాటి. ఆలయ అభివృద్ధి కమిటీ వారు స్థానిక విద్యాసంస్థల అధినేతలు, విద్యార్థుల సహాయ సహకారాలతో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. వాలంటీర్లుగా వచ్చిన విద్యార్థులు భక్తులకు అన్ని విధాలా సహాయ సహకారాలను అందించారు. భక్తులు ఇబ్బంది పడకుండా ఉదయం ప్రసాదం, మధ్యాహ్నం వేళ 10 వేల మంది భక్తులకు మహా అన్నసంతర్పణ, చల్లని మజ్జిగ, మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఏ ఒక్కరూ ఇబ్బందులకు గురికాకుండా ఏడు బ్యాచ్ లుగా విభజించి అక్షరాభ్యాసాలను దశలవారీగా నిర్వహించారు. మునిసిపల్, పోలీస్, రెవెన్యూ, అన్ని శాఖల అధికారులు సహాయ సహకారాలు అందించారు. పట్టణ పరిధిలోని మున్సిపల్ శాఖ వారి సహాయ సహకారాలతో భక్తులకు తాగునీటిని సరఫరా చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బాసరలో ఉన్న సరస్వతి అమ్మవారి ఆలయం మాదిరిగా ఎంతో గొప్పగా నిర్వహిస్తున్నారని భక్తులు కొనియాడారు.

## అంగరంగ వైభవంగా మిట్ట గంగమ్మ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు...



చంద్రగిరి, అక్టోబర్ 20 (ప్రజాపాలన న్యూస్):: చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మిట్ట గంగమ్మ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు గరుడ వాహనంపై ఊరేగిన మిట్టమీద గంగమ్మ తల్లి భారీగా తరలివచ్చిన భక్తులు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్దగల వినాయక స్వామి దేవాలయం వద్ద స్వామి వారికి పూజలు నిర్వహించి పాలకు వస్త్రం ధరించి, పట్టు వస్త్రాలతో కాలినడకన అమ్మవారికి పట్టు వస్త్రాలతో మంగళ వాయిద్యాలతో పోలెత్తిన డప్పులు, బాణాసంచా మోతతో పెద్దలు, పార్టీ కార్యకర్తలు, ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు పులివర్తి నానికి ప్రత్యేక ఆహ్వానం పలికారు. పులివర్తి నాని అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అమ్మవారి తీర్థప్రసాదాలను పులివర్తి నానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, అమ్మవారి భక్తులు భారీగా పాల్గొన్నారు.

# గంజాయి సేవించే వ్యక్తి అరెస్ట్




నూజివీడు, అక్టోబర్ 20, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామ శివారులో బత్తుల ఉదయ్ కిరణ్ అనే వ్యక్తి గంజాయిని కలిగి ఉండగా అతనిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద వున్న 1585 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు నూజివీడు రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ తెలిపారు. నూజివీడులో ఎస్సై తలారి రామకృష్ణ శుక్రవారం మాట్లాడుతూ గంజాయి గురించి బత్తుల ఉదయ్ కిరణ్ ను విచారించగా అతను సుమారు మూడు సంవత్సరాల క్రితం నూజివీడు సారథి కాలేజీలో చదువుతుండగా మొదటి సంవత్సరంలోనే చదువు మానివేసి గంజాయి త్రాగే అలవాటైనట్లు బత్తుల ఉదయ్ కిరణ్ తెలిపాడు. గంజాయి త్రాగడానికి అలవాటు పడి డబ్బులు కోసం తన తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసిందన్నారు. గంజాయిని తనకు తెలిసిన వ్యక్తి వద్ద కొనుగోలు చేసి తరలిస్తూ ఉండగా అతని వద్ద గంజాయి సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, నూజివీడు డిఎస్పి ఈ అశోక్ కుమార్ గౌడ్ ఆదేశం, నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి బాల సురేష్ పర్యవేక్షణ లో ఈ దాడి నిర్వహించినట్లు వివరించారు. దేశానికి వెన్నెముక అయిన యువత ఇటువంటి మాదక ద్రవ్యాల వినియోగానికి అలవాటు పడి వారి యొక్క బంగారు భవిష్యత్తు ను పాడు చేసుకుంటున్నారని వాపోయారు. సరదాగా గంజాయి సేవించడానికి స్నేహితులతో అలవాటు పడి అదే దురలవాటు గా మారి విద్యార్థులు వారి యొక్క చదువును పాడు చేసుకుంటున్నారని, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పిల్లల యొక్క అలవాట్ల ను గమనిస్తూ దురాలవాట్లకు దూరంగా ఉండేలాగా తల్లిదండ్రులు వారి పిల్లలకు అవగాహనను కల్పించాలని సూచించారు. మీ గ్రామ పరిధిలో ఎవరైనా గంజాయి కి అలవాటు పడిన ఎడల లేదా గంజాయి సేవించిన, రవాణా చేసిన సేవించిన వారి గురించి పోలీసువారికి సమాచారం అందజేయగలరని తెలిపారు. ఏ విధమైన సమాచారం ఇచ్చినా వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచగలమని, ఈ విషయంలో ఏ విధమైన సందేహాలకు తావు లేదని ఎస్ఐ తలారి రామకృష్ణ స్పష్టం చేశారు. గంజాయి, మాదకద్రవ్యాలే కాక, పేకాట, కోడి పందాలు, జూదం, ఆకతాయిలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అసాంఘిక శక్తుల సమాచారాలను డయల్ 100 లేదా పోలీసులకు తెలపాలని సూచించారు. ఇలా తెలియచేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలన్నారు.

## పట్టాలెక్కిన తొలి ర్యాపిడ్ఎక్స్ రైలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ రెండింటి మధ్య అయిదు స్టేషన్లు ఉంటాయి.

పూర్తిగా ఏసీ బోగీలే..!

నమోభారత్ రైళ్లలో అన్నీ ఏసీ బోగీలే ఉంటాయి. ప్రతి రైలులో 2 ప్లస్ 2 తరహాలో సీట్లు ఉంటాయి. నిలబడటానికి విశాలమైన ప్రదేశం, సామాన్లు ఉంచేందుకు అరలు, సీసీ టీవీ కెమెరాలు, అత్యవసర ఎగ్జిట్ మార్గాలు, ల్యాప్టాప్, మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, రూట్మ్యాప్లు, దానంతట అదే నియంత్రించుకునే లైటింగ్ వ్యవస్థ ఉంటాయి.

సర్వీసుల వేళలు...

ఈ హై స్పీడ్ రైళ్లు ఉదయం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు సేవలందిస్తాయి. పావుగంటకు ఒకటి చొప్పున నడుస్తాయి. తర్వాత అవసరాన్ని బట్టి అయిదు నిమిషాలకొకటి నడుపుతారు. ప్రతి రైలులో ఆరు కోచ్లు ఉంటాయి. ప్రామాణిక కోచ్లలో 72, ప్రీమియం తరగతిలో 62 సీట్లు చొప్పున ఉంటాయి. నిల్చొని ప్రయాణించేవారితో కలిపి ఏకకాలంలో 1,700 మంది వీటిలో వెళ్లవచ్చు.

టికెట్ ధరలు..

ప్రామాణిక కోచ్లలో టికెట్ ధర రూ.20-50 మధ్య, ప్రీమియం కోచ్లలో రూ.40-100 మధ్య ఉంటుంది. ప్రతి రైలులో ఒక కోచ్ను మహిళలకు కేటాయించారు. మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధులకు ప్రతి కోచ్లోనూ కొన్నిసీట్లను కేటాయించారు. ప్రీమియం కోచ్లలో వెనుకకు వాలి కూర్చొనేలా సీట్ల అమరిక ఉంటుంది. కోటు, పుస్తకాలు వంటివి తగిలించుకునే ఏర్పాట్లు చేశారు. ఫుట్ రెస్ట్లు ఉంటాయి. ప్రీమియం కోచ్లో ప్రయాణికులకు సహాయపడేందుకు ఒకరు అందుబాటులో ఉంటారు. ఎనిమిది ఆర్ఆర్టీఎస్ కారిడార్లకుగానూ ముందుగా మూడింటిని ప్రాధాన్య ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు.

## రుషికొండపై మొత్తం నాలుగు బ్లాకులు రెడీ..

(మొదటి పేజీ తరువాయి)

1754 ఇండిపెండెంట్ గృహాలు, అపార్ట్మెంట్లను గుర్తించింది జిల్లా యంత్రాంగం. వీటిలో 1282 త్రీ బెడ్రూమ్ హౌసెస్ ఉంటే, 424 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఉన్నాయి. వీటిలో 15 విల్లాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ మధురవాడ, భీమిలి, అశీల్మెట్ట పరిధిలో ఉన్నాయి.ఇక కార్యాలయాల కోసం 15 భవనాల్లో 5 లక్షల 85 వేల చదరపు అడుగుల స్థలం ఉందంటూ జిల్లా యంత్రాంగం నివేదిక ఇచ్చింది. ఈ భవంతులన్నీ ఐటీ హిల్ నెంబర్ 2, హిల్ నెంబర్ 3, రేసపువాని పాలెంలో ఉన్నాయి. అవసరమైతే కల్యాణ మండపాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కూడా అందుబాటులో ఉన్నాయంటూ త్రీ మెన్ కమిటీకి జిల్లా యంత్రాంగం నివేదిక ఇచ్చింది. జిల్లా యంత్రాంగం ఇచ్చిన నివేదికను తీసుకుని అధికారుల నివాసాలు, కార్యాలయాలపై కసరత్తును ముమ్మరం చేయనుంది త్రీ మెన్ కమిటీ.

## సిఎం పదవి కంటే ఎపి ప్రజల భవిష్యత్ ముఖ్యం: పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రతికూల సమయాల్లోనే నాయకుడి ప్రతిభ ఏంటో తెలుస్తుందని పవన్ పేర్కొన్నారు.రాష్ట్రానికి మనం బలమైన రీతిలో దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకరి అండదండలు లేకుండా జనాదరణతో ఇంత దూరం వచ్చామని వివరించారు. నాడు 150 మంది క్రియాశీల సభ్యులతో పార్టీ ప్రారంభమైందని, ప్రస్తుతం పార్టీలో 6.5 లక్షల మందికి పైగా సభ్యులు ఉన్నారని వెల్లడించారు. పార్టీ పరంగా ఏ నిర్ణయమైనా తానొక్కడినే తీసుకోవడంలేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన పార్టీకి కళ్లు, చెవులు క్రియాశీల సభ్యులేనని అన్నారు. ప్రజల్లో ఉన్న మనోభావాలను, క్రియాశీల సభ్యుల అభిప్రాయాలను పలు నివేదికల ద్వారా తెలుసుకుంటున్నానని వెల్లడించారు. అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే టీడీపీతో కలిసి ముందుకు వెళుతున్నామని ఉద్ఘాటించారు.

## కొమ్మమూరు కాలువకు యుద్ధ ప్రాతిపదికన నీళ్లు ఇవ్వాలి: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



చీరాల, అక్టోబర్ 20, ప్రజాపాలన : కొమ్మమూరు కాలువకు యుద్ధ ప్రాతిపదికన నీళ్లు ఇవ్వాలని, వారబంది జరిపి అయినా, వేసిన వరి పంటను కాపాడాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.స్వర్ణ గ్రామంలోని నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలను పరిశీలించారు. నీరు లేకుండా ఎండిపోయిన భూముల్లో తిరిగారు.బీటలువారి ఎండిపోతున్న పంటలను స్వర్ణ రైతులతో కలిసి శ్రీనివాసరావు పరిశీలించారు. శ్రీనివాసరావు వస్తున్నారని తెలిసి, పెద్ద సంఖ్యలో గ్రామంలోని రైతులు ఆయనతో పాటు తిరిగి, ఎండి పోయిన పొలాలను చూపించారు. నీరు రాకపోతే, పంటలు పండగ పోతే తమకు చావే శరణ్యమని, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రైతులు ఒక్కొ క్క ఎకరాకు రు.20వేల నుండి 25వేల వరకు ఖర్చు పెట్టామని, ప్రభుత్వం ఆదుకోకపోతే తీవ్రంగా నష్ట పోతామని, రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, రైతులకు నీరు అందించడానికి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టిసీమలో పూర్తిస్థాయిలో అన్ని పంపులు ఆడించాలని, పులిచింతల నుండి కూడా యుద్ధ ప్రాతిపది కన నీరు తీసుకురావాలని, అందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలను, వెంటనే ప్రభుత్వం చేయాలని సూచించారు. ఇప్పుడున్న స్థితిలో ప్రభు త్వానికి ఇదే ప్రధానమైన కర్తవ్యం అని అన్నారు. ఇరిగేషన్ అధికారులు, ప్రభుత్వం చివరి భూముల వరకు, నీరు అందించడానికి కృషి చేయా లని ఆయన డిమాండ్ చేశారు. వారంలోపులోనే ప్రభుత్వం నీరు అందించలేక పోతే, రైతులు తీవ్రంగా నష్ట పోతారని హెచ్చరించారు. కార్య క్రమంలో శ్రీనివాసరావుతో పాటు, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు, రైతు సంఘం నాయకులు రాయల్ వినోద్, సిపిఎం నాయకులు యన్.బాబురావు, పి.కొండ య్య, జి. ప్రతాప్, ఏం. వసంతరావు, స్వర్ణ గ్రామ రైతులు హనుమంతరావు, ఏడుకొండలు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.


## దుష్ప్రచారాలు చేయటం సరి కాదు



చీరాల, అక్టోబర్ 20, ప్రజాపాలన : ఆయన వైద్యుడు కాదు కాంపౌండర్ అని, తమ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఫణి పై సోషల్ మీడియా లో వచ్చిన అవాస్తవాలను, దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఫణి ఎంబిబిఎస్ పూర్తి చేసి, ఐదేళ్లుగా తమ హాస్పిటల్ లో చాలా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న మంచి డాక్టర్ అని, ఐకాన్ హాస్పిటల్ డాక్టర్ ఎస్.కొండలరావు అన్నారు.తమ డాక్టర్ ఫణి పై సోషల్ మీడియాలో వచ్చిన అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని, హాస్పిటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన కోరారు. సురక్ష ప్రభుత్వ కార్యక్రమానికి ప్రవేటు డాక్టర్లను కూడా ఆహ్వానించడంతో, తాను వెళ్లే క్రమంలో ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కొండలరావు అని, తన పేరుకు బదులుగా ఫణి పేరును కంప్యూటర్ ఆపరేటర్ పొరపాటున ప్రింటింగ్ తప్పుగా చేశారని అన్నారు. వైద్యుడిని కాంపౌండర్ తో పోలుస్తూ, దుష్ప్రచారం చేయటం బాధాకరమన్నారు. సమావేశంలో డాక్టర్ ఫణి మాట్లాడుతూ, తాను అందరి వైద్యులు లాగే, ఎంబిబిఎస్ పూర్తి చేసి ధృవీకరణ పత్రా లు పొంది, గత ఐదు సంవత్సరాలుగా ఐకాన్ హాస్పిటల్లో వైద్య సేవలు అందిస్తున్నానని వివరించారు. అందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను చూపుతూ, వివరాలు వెల్లడించారు. తాను ఎప్పుడూ ఎముకల వైద్యుడిని అని ఎవరి వద్ద చెప్పలేదన్నారు. జరిగిన పొరపాటును జిల్లా వైద్యశాఖాధికారులకు తెలియజేశామన్నారు.అసత్య దుష్ప్రచారాలు దయచేసి చేయవద్దని, ఉద్దేశపూర్వకంగా కాకుండా, వాస్తవాలను విచా రించి, వెలుగులోకి తేవాలని మీడియా వారికి విజ్ఞప్తి చేశారు.

## అమెరికా తెలుగు సాహిత్య సదస్సుకు డాక్టర్ బీరం.సుందరరావు

అభినందించిన ఆయా రంగాల ప్రముఖులు



చీరాల, అక్టోబర్ 20, ప్రజాపాలన : అమెరికాలోని సిలికానాంధ్ర యూనివర్సిటీలో ఈ నెల 21, 22తేదీల్లో( శని, ఆదివారాలు) జరుగ నున్న, అమెరికా తెలుగు సాహిత్య సదస్సులో ప్రసంగించేందుకు, ప్రముఖ కవి డా.బీరం సుందరరావుకు ఆహ్వానం అందింది. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సుకు, వివిధ దేశాలకు చెందిన తెలుగు కవులు, రచయితలు, ప్రతినిధులు హాజరవు తున్నారు. సుందరరావు "తెలుగు కవిత్వంలో కొత్త గొంతులు "అనే అంశంపై సదస్సులో ప్రసంగిస్తారు. చీరాలకు చెందిన డాక్టర్. బీరం. సుందరరావు విశ్రాంత తెలుగు అధ్యాపకులు. ఈ ఏడాది జులైలో అమెరికాలో జరిగిన తానా మహాసభలకు సుందరరావు హాజరయ్యారు. చీరాలకు చెందిన పలువురు రచయితలు, వివిధ సంస్థల ప్రతినిధులు,ఆయా రంగాల ప్రముఖులు సుందరరావు కు అభినందనలు తెలిపారు.

## జరగబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేద్దాం: రాష్ట్ర మహిళా నాయకురాలు కృపా లక్ష్మి



ప్రజాపాలన,( ఎస్ఆర్ పురం- ప్రతినిధి): గంగాధర నెల్లూరు నియోజకవర్గం, ఎస్ ఆర్ పురం మండలం, దీపిక కళ్యాణ మండపంలో జగనన్న ఆంధ్ర రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కృపాలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృపా లక్ష్మి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధిని రాష్ట్రంలో కుల ,మత విభేదాలు లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అందుకే ఆంధ్ర రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి కావాలి తెలిపారు. మంచి చేసే వ్యక్తులకు మనం అండగా నిలబడదాం మనకెంతో మంచి చేసిన వైయస్ జగన్ మోహన్ రెడ్డికి జరగబోయే ఎన్నికల్లో ఓటేసి మరోసారి ముఖ్యమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులకు , గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు వాలంటరీలకు దిశ నిర్దేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ సరిత జనార్ధన్, మండల అధ్యక్షులు మణి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భవానీల అన్నదానానికి విరాళం ఇచ్చిన టీడీపీ యువ నాయుకుడు నవీన్ జ్ఞానేశ్వర్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 20: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం వేములసవలస పంచాయతీ ఉప సర్పంచ్, టిడిపి యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తగరపువలస లో గల భవానీలకు పదివేల రూపాయలు విరాళంగా అందించారు. శనివారం నిర్వహించే అన్నదానానికి తన వంతు సాయం అందించినట్లు పేర్కొన్నారు. యువతలో ఆధ్యాత్మిక చింతన పెరుగుతోందన్నారు. తద్వారా వారికి మానసిక ప్రశాంతత కలగడంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉంటుండడం ఎంతో ఆనందదాయకమైన విషయం అన్నారు.

## ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయం





నూజివీడు, అక్టోబర్ 20, ప్రజాపాలన ప్రతినిధి:ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు మండల తహసిల్దార్ ఎల్లారావు అన్నారు. నూజివీడు మండలం మొక్కసా నరసన్నపాలెం (ఎంఎన్ పాలెం) గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎల్లారావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ఇంటింటికి సర్వే చేసి ప్రజల ఆరోగ్య స్థితిగతులపై వివరాలను సేకరించడం జరిగిందన్నారు. అనారోగ్య లక్షణాలు ఉన్న వారి వివరాలతో మెడికల్ క్యాంపులు నిర్వహించి, ఉచిత పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఉచిత శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి అవకాశాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకొని అందరూ ఆరోగ్యంగా వర్ధిల్లాలని అభిలాషించారు. ఏ విధమైన అనారోగ్య లక్షణాలు ఎప్పుడు ఏర్పడినా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రమైన ఏలూరు నగరం లోని ఆశ్రమం ఆసపత్రి వైద్య నిపుణులు, పిహెచ్సి వైద్యులు ప్రజలకు పరీక్షల నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయపాటి మాధవి, ఎంపీటీసీ కూచిపూడి లక్ష్మీ ప్రసన్న, వైఎస్ఆర్సిపి నాయకులు బోయపాటి ప్రతాప్ చౌదరి, అధికారులు, వైసీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగులను వేధిస్తే పుట్టగతులుండవు

### జగన్ సర్కార్ కు టిడిపి జిల్లా సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి హెచ్చరిక

### యుటిఎఫ్ దీక్షలకు రాజకీయ పార్టీలు, పలు ప్రజా సంఘాల మద్దతు




కడప జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) కడప యుటిఎఫ్ భవన్లో చేపట్టిన రెండవ రోజు "ఆమరణ నిరాహార దీక్షలను" సందర్శించి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ సాధారణ ప్రజలనే కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులతో సహా అన్ని వర్గాలను వంచించిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత ఎన్నికలకు ముందు రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగులు అడగకుండానే అధికారంలోకి వచ్చిన వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని మాట ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని ఆయన నిలదీశారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించమని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమిస్తుంటే అంతకంటే ప్రమాదకరమైన జిపిఎస్ విధానాన్ని అమలు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని, అందులో ప్రభుత్వ విద్యా రంగం కూడా ఉండటం దురదృష్టకరమన్నారు. ఈ నాలుగున్నరేళ్ళ కాలంలో ఏ ఉద్యోగి కూడా సంతోషంగా లేడన్నారు. గురువులకు సైతం శఠగోపం పెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ముఖ్యమంత్రి కనీసం సంఘ నాయకులను కూర్చోబెట్టి చర్చించిన పాపాన పోలేదన్నారు. పాత పెన్షన్ అమలు విధానంపై తమ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యోగులకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. దీక్షలకు సంఘీభావంగా పాల్గొన్న ఎస్టీయుూ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వి.రమణారెడ్డి, వై.వెంకట సుబ్బయ్యలు మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని ప్రజలను తప్పుదారి పట్టించడం దుర్మార్గమన్నారు. చిన్న చిన్న రాష్ట్రాలు, ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తుంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు చేయలేకపోతున్నదో సమాధానం చెప్పాలన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ట్రెజరర్ బి.రాజశేఖర్ రాహుల్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.డి.దేవదత్తం మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు కోసం దీక్షలు చేపట్టిన నాయకుల ఆరోగ్యాలు క్షీణిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. దీక్షలు చేపట్టిన వారికి కనీసం వైద్య పరీక్షలు చేపట్టకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ఈ ప్రభుత్వ వైఖరిని తేట తెల్లం చేస్తున్నదన్నారు. దీక్షలు చేపట్టిన వారికి ఏదైనా హాని జరిగితే ఈ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, సహాధ్యక్షుడు వై.రవికుమార్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్ లు దీక్షలో కొనసాగుతున్నారు. రెండవ రోజు వారి ఆరోగ్య పరిస్థితి దిగజారింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబుల్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ,యస్.ఎజాజ్ అహ్మద్, వి.పర్వీన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్యమేరి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, సిపిఎస్ జిల్లా కో-కన్వీనర్ అయ్యవారు రెడ్డి, ఆర్.యు.పి.పి జిల్లా ట్రెజరర్ బాల నరసింహులు, ప్రముఖ జాతీయ ఉర్దూ కవి సర్తాజ్ ఫైజీ, ప్రముఖ ఆధునిక కవి మజ్జారి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి మాలపాటి మారుతి ఆరుషి రెడ్డిని సత్కరించిన రెడ్ క్రాస్ పల్నాడు జిల్లా శాఖ




పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి)సౌత్ ఇండియా సి .బి. ఎస్ .సి జోనల్ స్థాయి విలువిద్య పోటీలలో మూడవ ర్యాంకు సాధించిన నరసరావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ రామలింగారెడ్డి మనవడు చిరంజీవి మాలపాటి మారుతి ఆరుషి రెడ్డిని రెడ్ క్రాస్ నరసరావుపేట కార్యవర్గ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సౌత్ ఇండియా సి. బి .ఎస్ .సి జోనల్ స్థాయిలో, అండర్ - 14 విభాగంలో విలువిద్య పోటీలలో 170 మంది పోటీ చేయగా అందులో మాలపాటి మారుతి ఆరుషి రెడ్డి మూడో ర్యాంక్ సాధించడం చాలా ఆనందకర విషయం మరియు గర్వించదగ్గ విషయమని రాబోయే కాలంలో డెహ్రాడూన్ లో జరిగే జాతీయ విలువిద్య పోటీలలో విజయం సాధించి మన నరసరావుపేట మరియు ఆంధ్ర రాష్ట్ర ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలబెట్టాలని అదేవిధంగా చిన్నతనంలోనే అతని లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారి తాతగారు, అమ్మమ్మ గ మరియు వారి తల్లిదండ్రులు ప్రత్యేక శిక్షణను అందించి అతని ఈ స్థాయిలో ఉండటానికి కారణమయ్యారని ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పి . వి.ఎం. శరత్ బాబు , కోశాధికారి మురళీకృష్ణ , మేనేజింగ్ కమిటీ సభ్యులు కే .ఎం. యన్ వి . శ్రీనివాస గుప్తా , మాజీ కౌన్సిలర్ మస్తాన్ వలీ , విజేత ఎలక్ట్రానిక్స్ నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ శ్రీహరి పై చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఖండించిన వీరాపురం జయచంద్ర



ఏర్పేడు ప్రజాపాలన న్యూస్. ఈవేళ ఉదయం నుంచి వాట్సాప్ గ్రూప్ లలో హల్చల్ చేస్తున్న తిరుపతి జిల్లా ఏర్పడి మండలం సిఐ శ్రీహరి పై చేస్తున్న తప్పుడు ఆరోపణలు ఖండిస్తూ వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన వీరాపురం జయచంద్ర అనే నేను కచ్చితంగా దీన్ని ఖండిస్తున్నాను ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి ప్రజలు కాపాడుతూ అహర్నిశలు శ్రమిస్తూ లాండ్ ఆర్డర్ ని కంట్రోల్ తీసుకుంటూ తన పని తాను పని తను చేసుకుంటే తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కొంతమంది కార్యకర్తలు అందులో కృష్ణవేణి అనే ఒక మహిళ రోడ్డు మీదకు వచ్చి హైవేలో నడిరోడ్డు మీద టపాసులు కాలుస్తుంటే సట్టరీత్య హైవేలో టపాసులు కాల్చకూడదని రాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతాయని తాను సిఐ గారు అయినటువంటి కార్యకర్తలకు చెప్పడం వల్ల వాళ్లు కులాన్ని అడ్డం పెట్టుకొని కులాన్ని దుర్వినియోగం చేస్తూ సిగారిపై తప్పుడు కేసులు పెట్టడం స్వభావం కాదు అని ఈ సభ ముఖంగా ఈ మీడియా సాక్షిగా నేను ఖండిస్తున్నాను కృష్ణవేణి గారు మీరేంటో ప్రజలకు తెలుసు సిఐ గారు ఎంత శ్రమిస్తున్నారు ఇప్పటివరకు కూడా కంట్రోల్ తీసుకుంటూ చిన్న పొరపాటున లేకుండా వ్యక్తి మీద మీరు అప్పటి నుండి వేయడం మీరు కులాన్ని కూడా దుర్వినియోగం చేస్తున్నారు జై చంద్ర అనే నేను కూడా మాల కులానికి చెందిన వాడిని మీరు ఇలాంటి తప్పుడు కేసులు పెట్టు ప్రజల్ని మోసం చేయడం కరెక్ట్ కాదండి దయచేసి ఇప్పుడైనా తెలుసుకోండి మీరు పెట్టిన తప్పుడు కేసుల వల్ల చట్టం మిమ్మల్ని కూడా ఊరికే వదలదు దళిత సంఘాలు కూడా మీ దగ్గరకు వస్తాయి దళిత సంఘాలు కూడా మిమ్మల్ని వదలవు. దయచేసి అర్థం చేసుకోగలరు మీరు పెట్టిన తప్పుడు వాంగ్మూలం తప్పుడు ఆలోచనలని మానుకోండి.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలు



ప్రజా పాలన న్యూష్. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ వెదురుకుప్పం మండలం దిగువ పలాలు పంచాయితీ ఆళ్లమడుగు గ్రామం నందు నవరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ముఖ్య అతిథులు వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామ పెద్దలు సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామస్తులు, టిడిపి ప్రధాన కార్యదర్శి రామయ్య, ఎస్ఎస్సి మండల నాయకురాలు కొత్తపల్లి రత్నమ్మ, రాజకుమారి, గ్రామ సచివాలయం కన్వీనర్ రోజా,గ్రామ మహిళలు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## హెచ్.పీ గ్యాస్ నూతన భవనం ప్రారంభం



ఏర్పేడు ప్రజాపాలన ప్రతినిధి : మండల కేంద్రమైన హెచ్.పీ గ్యాస్ నూతన భవనం పూతలపట్టు నాయుడుపేట హైవే ప్రక్కన ముందుగా ఉన్న హెచ్పీ గ్యాస్ ఆఫీస్ కి పక్కనే శుక్రవారం ఉదయం 10 గంటలకు భవనం ప్రారంభించారు. కావున హెచ్.పీ గ్యాస్ వినియోగదారులందరూ ఇకనుంచి ఈ నూతన భవనం వద్దకు వచ్చి మా యొక్క సేవలను ఉపయోగించుకుంటారని ప్రోపరేటర్ గాలి రవి, మేకలతూర్ చంద్రశేఖర్, వినియోగదారులకు తగిన సదుపాయాలను కూడా ఏర్పాటు చేశామని తెలియజేశారు.

## టిడిపిని గెలిపించి రాష్ట్ర అభ్యున్నతికి తోడ్పడండి



ఎర్రవారిపాలెం, అక్టోబర్ 20 (ప్రజాపాలన న్యూస్):టిడిపి జనసేన నాయకులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పుష్ప గుచ్చాలతోను మహిళలు మంగళ హరతులతో పులివర్తి సుధారెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ బ్రాహ్మరథం పట్టారు. తెలుగుదేశం పార్టీ ని గెలిపించి రాష్ట్ర అభ్యున్నతికి తొడ్పాటునందించాలని ఆ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. శుక్రవారం యర్రవారిపాలెం మండలంలోని నెరబైలు పంచాయతిలో పులివర్తి సుధారెడ్డి, మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబుతో నేను కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందించిన నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, ఇది ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును దేశ దేశాల నాయకులే ఖండిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల అభ్యుదయం కోసం పాటుపడే నారా చంద్రబాబు నాయుడు ఏనాటికైనా కడిగిన ముత్యంలా చరిత్ర పుటల్లో నిలిచిపోతారని అన్నారు. మండలంలోని బిసి కాలనీ, దళిత వాడల్లో తాగునీటి సమస్యలు తలెత్తడం తో ప్రజలు ఈ సమస్యను అధికారులు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆమెకు విన్నవించడంతో అధికారులు పై సుధారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. దళితుల ఓట్లు వేయించుకుని అధికారం లోకి వచ్చారు. దళితుల అభివృద్ధి మరిచారు అన్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే గా పులివర్తి నాని కి అవకాశం ఇవ్వాలని కోరుతూ ప్రచార కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేసారు. మీ ఆడపడుచును ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించడి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 21,అక్టోబరు 2023

# ఆకలిపై యుద్ధం ప్రకటించిన దార్శనికుడు!

భారతదేశ వ్యవసాయ చరిత్రలో పురోగతికి సమానార్థకంగా ఎం.ఎస్. స్వామినాథన్ పేరు చిరకాలం నిలుస్తుంది. ఆ మహానుభావుడి కృషి ఫలితంగా ఒకప్పుడు ఆహార పదార్థాలను దిగుమతి చేసుకున్న మన దేశం ఈ రోజు ఎగుమతి చేసే దేశంగా ఎదిగింది. భారతదేశ చరిత్రలో ఎన్నో కరువులు కోట్లాది మందిని పొట్టనపెట్టుకున్నాయి. అతివృష్టి, అనావృష్టుల వలన వేలాది ఎకరాల పంటలు నాశనం అయ్యేవి. 1943లోని బెంగాల్ కరువుకు స్వామినాథన్ ప్రత్యక్ష సాక్షి. అప్పట్లో తల్లిదండ్రుల అభీష్టం మేరకు మెడిసిన్ చేయాలనుకున్న స్వామినాథన్ బెంగాల్ కరువును చూసి నిర్ణయం మార్చుకున్నారు. ఆ కరువులో 30 లక్షల మంది ఆకలిచావులు చూసి, వ్యవసాయ శాస్త్రం చదవాలని, ఆకలి లేని భారతదేశాన్ని చూడాలని అభిలషించారు. 1947లో న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో పీజీ చేసి, కేంబ్రిడ్జి యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 1954లో ఇండియాకు తిరిగి వచ్చారు. 1950–55లో భారతదేశం కేవలం 50మెట్రిక్ టన్నుల ఆహారాన్ని మాత్రమే ఉత్పతి చేసింది. అప్పటి దేశ జనాభా 36 కోట్ల మందికి ఇది ఏ మాత్రం సరిపోయే ఉత్పత్తి కాదు. అందువల్ల దేశం 4.8 మెట్రిక్ టన్నుల ఆహారాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకునేది. ఈ పరిస్థితుల్లో, మెక్సికోకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త నార్మన్ బార్లాంగ్, డాక్టర్ స్వామినాథన్‌లు కలిసి వ్యవసాయ రంగంలో చేసిన కృషి భారతదేశ వ్యవసాయ ముఖచిత్రాన్నే మార్చివేసింది. 1960వ దశకంలో పెరుగుతున్న జనాభాతో, ముంచుకొస్తున్న కరువుతో దేశం సంక్షోభం అంచున ఉంది. ఈ తరుణంలోనే డాక్టర్ స్వామినాథన్ ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు అధిక దిగుబడినిచ్చే పంట వంగడాలను దేశంలో ప్రవేశపెట్టారు. గోధుమలు, వరి, ఇంకా ఇతర ప్రధాన పంటలకు అధిక దిగుబడినిచ్చే వంగడాలను వృద్ధి చేశారు. స్వామినాథన్ అవిశ్రాంత ప్రయత్నాలు భారతీయ వ్యవసాయంలో గొప్ప మార్పును తీసుకువచ్చాయి. పరిశోధన, క్షేత్రస్థాయి పరీక్షల ద్వారా స్వామినాథన్, ఆయన బృందం ఎక్కువ దిగుబడి ఇచ్చే వంగడాలను తెచ్చారు. తక్కువ నీటి వినియోగంతోపాటు, రోగనిరోధకశక్తి సామర్థ్యాలను ప్రదర్శించే పంటల జాతులను అభివృద్ధి చేసారు. ఈ వంగడాలను రైతులకు పంపిణీ చేయడంతో పాటు వారికి తగిన శిక్షణను, మద్దతును అందించి ఉత్పాదకతలో నూతన శకానికి నాంది పలికారు. స్వామినాథన్ కృషితో ప్రేరేపితమైన ఈ హరిత విప్లవం భారతదేశ ఆహార ఉత్పత్తి సామర్థ్యాలపై పరివర్తనాత్మక ప్రభావాన్ని చూపింది. ఒకప్పుడు ఆహార సహాయం కోసం విదేశాలపై ఆధారపడిన భారతదేశం, పెరుగుతున్న జనాభాకు ఆహారం అందించగల స్వయం సమృద్ధ దేశంగా ఆవిర్భవించింది. 2022లో మనదేశం 330.5 మెట్రిక్ టన్నుల ఆహారాన్ని ఉత్పతి చేసిందంటే అది డా. స్వామినాథన్‌తో పాటు, ఆయన బృంద సభ్యులైన నార్మన్ బార్లాంగ్, ఎ.కె. శర్మ వంటి వారి కృషి ఫలితమే! 135 కోట్ల మందికి సరిపడా ఆహారంతో పాటు, 40శాతం అదనపు స్టాకు దగ్గర ఉంచుకోగలుగుతున్నామంటే అందుకు కారకుడు వారే! అదేవిధంగా డాక్టర్ స్వామినాథన్ రచనల వలన, చాలామంది వ్యవసాయ రంగలో పరిశోధనలతో కొత్త రకపు వంగడాలను వృద్ధి చేశారు. స్వామినాథన్ ఫౌండేషన్ ద్వారా ఆయన కూడా రైతుల సాధికారత కోసం నిరంతరం పనిచేశారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఉండాలని అప్పటి భారత ప్రభుత్వానికి రికమెండ్ చేశారు. అదే విధంగా పెరుగుతున్న భూతాపాన్ని ఎదుర్కోవడానికి మనం ఎన్విరాన్మెంటల్ సస్టెయినబిలిటీ మీద దృష్టిపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. దీర్ఘకాలిక వ్యవసాయ విజయాన్ని నిర్ధారించడంలో, తక్షణ ఆహారోత్పత్తికి మించి, పర్యావరణ సుస్థిరతకు ఉన్న ప్రాముఖ్యతను ఆయన అర్థం చేసుకున్నారు. సుస్థిర వ్యవసాయం కోసం స్వామినాథన్ ఇచ్చిన పిలుపు భారతదేశంలో సేంద్రియ వ్యవసాయ ఉద్యమాలకు పునాది వేసింది. స్వామినాథన్ హరిత విప్లవ బ్లూప్రింట్ ప్రపంచవ్యాప్తంగా స్వీకరించబడింది. ఆయన వారసత్వాన్ని తలుచుకుంటూ, ఆయన విప్లవాత్మక వ్యవసాయ దార్శనికత రైతులు, విధాన నిర్ణేతల హృదయాల్లో సజీవంగా ఉండేలా ఆయన రచనల నుంచి మన యువత ప్రేరణ పొందడం అవసరం.

# బోనెక్కిన ఎలెక్టోరల్ బాండ్లు!

రాజకీయ పార్టీలకు రహస్యంగా ఎన్నికల విరాళాలు చెల్లించడానికి అవకాశమిస్తున్న ఎలెక్టోరల్ బాండ్స్ పథకంపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ఎట్టకేలకు ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనానికి నివేదించడం హర్షించవలసిన పరిణామం. పారదర్శకం, జవాబుదారీ అని శ్లాఘిస్తూ కేంద్రం 2018లో తీసుకొచ్చిన ఈ పథకం ఆచరణలో గుప్పెట బిగించిందేగాని ఏ మాత్రం తెరవలేదని, ఈ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చేవారి పేర్లు బయటపడకుండాను, వాటిని అందుకొనే పార్టీలు ఆ వివరాలను ఎన్నికల సంఘానికి కూడా తెలియజేయనవసరం లేకుండాను చేసిందని పిటిషనర్లు ఎత్తి చూపారు. తమకు వచ్చిన బాండ్ల వివరాలను వెంటనే ఎన్నికల సంఘానికి సమర్పించాలని 2019 ఏప్రిల్‌లో ముగ్గురు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ ఈ బాండ్లకు సంబంధించిన వివరాలు ప్రజల దృష్టికి రాకుండా తప్పించుకోగలుగుతున్నాయి. అందుచేత ఇంత కాలానికి భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఈ పిటిషన్లను ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనానికి నివేదించారు. ఈ ధర్మాసనం ఈ నెల 31వ తేదీన ఈ కేసును విచారణకు చేపడుతుంది. కామన్ కాజ్, ప్రజాస్వామిక సంస్కరణల సంఘం (ఎడిఆర్), కాంగ్రెస్ తరపున జయ ఠాకూర్, సిపిఐ(ఎం) తదితరులు ఈ పిటిషన్లను దాఖలు చేశారు. విచిత్రమేమిటంటే ఈ బాండ్ల ద్వారా విరాళాలు సమర్పించుకొనే వారి పేర్లను పూర్తిగా రహస్యంగా వుంచుతున్నారని ఒక పిటిషనర్ చేసిన ఫిర్యాదును 2021 మార్చిలో సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది. ప్రజలు పన్నుల ద్వారా చెల్లించే సొమ్ముతో నిర్వహిస్తున్న ఎన్నికల మీద ప్రైవేటు విరాళాల ద్వారా రాజకీయ పార్టీలు పొందే అపారమైన నిధుల పెత్తనం ప్రజాస్వామ్యానికి హానికరం కాదా? ఎన్నికలలో పార్టీల ఖరులను కూడా ప్రభుత్వమే భరించాలన్న సూచన ఆచరణలో బొత్తిగా అసాధ్యమా? ఈ విరాళాల పద్ధతి ప్రభుత్వాలతో పనులుండే సంపన్న కార్పొరేట్ యాజమాన్యాలు అధికారంలోకి రాగల అవకాశాలు అధికంగా వుండే పార్టీలకు ఇష్టావిలాసంగా నిధులు చెల్లించడానికి దోహదం చేస్తుంది. ఆ డబ్బుతో ఆ పార్టీలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయగలుగుతాయి. ఇది ప్రజాస్వామ్య మౌలిక విలువలకే విఘాతమైనది. అయినా ఇప్పటికీ ఇది కొనసాగుతూనే వుంది.

# ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని ఉపాధి కల్పన

కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలను విడుదల చేశాయి. బిజెపి ఎన్నికల ప్రణాళిక వీటికి భిన్నంగా ఏమీ ఉండదు. ఆయా ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రణాళికలో పేర్లు వేరైనప్పటికీ సామాన్య అంశాలు చాలా ఉన్నాయి. ఆసరా పథకం, సబ్సిడీ పై గ్యాస్ సిలిండర్, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, స్వంత ఇల్లు మొదలైనవి వీటిలోని సామాన్య అంశాలు. ఉపాధి కల్పన గురించి ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తి ఈ ప్రణాళికల్లో లేవు. ఓటర్లకు ఆకర్షణీయంగా ఓట్లు వేయించుకోవడానికి పరిమితమైన సంక్షేమ పథకాలు బడ్జెట్ల కేటాయింపు వీటిలల్లో కనపడుతుంది. పదేళ్ళక్రితం లక్షలాది మంది విద్యార్థులు, యువకులు ఉద్యోగాల కోసం ఎదురుచూశారు. ఈ పదేళ్ళలో అలా చూసేవాళ్ళు రెట్టింపయ్యారు. అయినా వీరి గురించి ఎన్నికల ప్రణాళికల్లో శ్రద్ధ లేదు. కుల వృత్తులవారీగా చేపడుతున్న పథకాలు అవి విద్యావంతులకు సంబంధించినవి కావు. విద్యావంతులైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉపాధికల్పన కోసం చిన్నకారు పరిశ్రమలు, వ్యాపారాలు, ట్యాక్సీ సర్వీసు సెక్టార్ లోన్ల గురించి ఊసే లేదు. ఐదారేళ్ళుగా వీటికి బడ్జెట్లే లేవు. వ్యవసాయంలో రైతుబంధు పేరిట, రుణాల మాఫీ పేరిట లక్ష కోట్లకు పైగా ప్రజల ధనం ఇచ్చేశారు. కానీ చేతివృత్తులు చేసుకుంటున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల వారికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వలేదు. రైతు రుణమాఫీ అని మాట్లాడుతుంటారు. ఉత్పత్తి కులాల, సేవా కులాల రుణమాఫీ ఊసే లేదు. ఆత్మహత్యలు ఆగిపోవడం లేదు. ఐదెకరాల లోపు రైతులకు రైతుబంధు అవసరమే. కొంత రుణమాఫీ అవసరమే. ఐదెకరాల పైన కుటుంబాలకు, బూపట్టా దారులకు రైతుబంధు, రుణమాఫీ అనవసరం. వీటిని ఇచ్చి వారిని లక్షాధికారులను చేస్తున్నారు. ఎవరబ్బ సొమ్మని వీరికి ఇస్తున్నారు. కనీసం ఆ భూమి దున్నే కౌలుదారులకు రైతుబంధు, రుణమాఫీ నిరాకరిస్తున్నారు. దీనివల్ల జరిగే నష్టాలు ఎన్నో. 50 యేళ్ళుగా అనేక పార్టీలు ఉద్యమాలు చేసి వ్యవసాయ భూములను సాధించుకున్న పేదలు రైతుబంధు వల్ల భూములు కోల్పోయారు. ధరణి అనే కొత్త విధానం ఒక మోసపూరితమైన పథకం. 40 శాతం భూములు కిరికిరిలో పడడమే ఇది ఎంత మోసపూరితమో తెలుపుతుంది. దీంట్లో భూమి మీద దున్నుకుంటున్న అనుభవదారు కాలమ్, కౌలుదారు కాలమ్ తీసేశారు. ఇందులో ఒక పెద్ద మోసం ఉంది. దీనివల్ల లక్షలాది ఎకరాలు పేద ప్రజల నుండి తిరిగి భూస్వాముల పరమయ్యాయి. ఎందుకంటే ఉద్యమం చేసి దున్నుకున్న భూములు, అనుభవదారు కాలమ్ కిందే ఉండేవి. ఈ విషయం పట్ల వామపక్షాలు, నక్సలైట్లు, మావోయిస్టులు కూడా మాట్లాడకపోవడం చాలా విషాదకరమైన విషయం. ధరణిని, రైతుబంధు విధానాన్ని, రుణమాఫీ విధానాన్ని వెంటనే రద్దు చేయడం అవసరం. పాత విధానంలోకి తిరిగి రికార్డులను మార్చడం అవసరం. గ్రామ పంచాయితీ స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో సభలు నిర్వహించి ఎవరి భూములు ఎవరియో, ఎవరు దున్నుకుంటున్నారో వారికే కేటాయించడం ద్వారా సామాజిక సంఘర్షణ, సామాజిక అసమానతలు నిర్మూలించడం అవసరం. ఆంధ్రాలో కౌలుదారులకు రైతుబంధు ఇస్తున్నప్పటికీ తెలంగాణాలో ఇవ్వకపోవడంలో గల మోసమేమిటంటే రైతుబంధు, ధరణి ద్వారా కమ్యూనిస్టులు, నక్సలైట్లు దశాబ్దాలుగా ఎన్నో ఉద్యమాలు చేసి, రాళ్ళు రప్పల భూమిని సాగుయోగ్యం చేసుకున్న తర్వాత ఆ భూమిని అప్పనంగా ప్రభుత్వం, భూస్వాములు కైంకర్యం చేసుకోవడానికి ఉపయోగపడుతున్నది. అసలు లక్ష్యం ఇదే. ఒక్క కలం పోటుతో లక్షలాది రైతాంగం ఉద్యమాల ఫలాలను నీరుగార్చి వమ్ము చేసిన గొప్ప మోసపూరిత పథకం రైతుబంధు, ధరణి. ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితం. వాటిని కూడా సరిగా నింపడం లేదు. నిరుద్యోగ భృతి జాడ లేదు. ఆసరా పథకం మూడు వేలు, ఐదు వేలు ఇచ్చినట్టుగా కూడా నిరుద్యోగులు





పనికిరావడం లేదు. విద్యావంతులు అంతా సంఘటితంగా, అసంఘటితంగా ఉండిపోతున్నారు. వారిని పట్టించుకునేవారే లేరు. ముప్పై లక్షలమంది నిరుద్యోగులుగా ఉద్యోగాల కోసం నమోదు చేసుకున్నారు. ఇందులో చాలామేరకు ఇతర ఉద్యోగాలు చేస్తున్నవారే అని కేటిఆర్ ఒక ఇంటర్వ్యూలో అన్నారు. అది నిజమే. అయితే అర్హతకు తగిన ఉద్యోగం, ఉపాధి కోసం ప్రతి ఒక్కరు తన్లాడతారు. దానికి చేయూతనివ్వడం ప్రభుత్వం యొక్క సమాజం యొక్క బాధ్యత. ఉన్నత విద్యావంతులు పిడుకలు చేసుకొని, బజ్జీలు చేసుకొని, ఇడ్లీలు చేసుకొని బతుకవచ్చు అని చెప్పే మాట హాస్యాస్పదమైనది. విద్య అర్హతకు సరియైనటువంటి కల్పనే సమాజం ఎదగడానికి, సంపద పెరగడానికి తోడ్పడుతుంది. కేంద్ర నాయకులకు, రాష్ట్ర నాయకులకు ఈ విషయం తోచకపోవడం విషాదకరమైన విషయం. ఎన్ని ఆకర్షణీయ పథకాలు పెట్టినా చాలా సెక్షన్లు ఈ పథకాల వెలుపలే ఉండిపోయాయి. ఉదాహరణకు ఆటో డ్రైవర్లు, కారు డ్రైవర్లు ఓన్ యువర్ ఆటో, ఓన్ యువర్ క్యాబ్ స్కీమ్‌తో సహకరిస్తే పదిహేను లక్షలమంది డ్రైవర్లకు ఆదాయం రెట్టింపవుతుంది. ఇండ్లల్లో పనిచేసే మహిళా కార్మికులు రోజుకు మూడు, నాలుగు ఇండ్లల్లో పనిచేస్తారు. వారికి ఇచ్చే వేతనం అతి తక్కువ. రాష్ట్రంలో పదిలక్షల మంది మహిళా పనిమనుషులున్నారు. వీరికి ఆసరా పథకం ఇవ్వాలని ఎవరికీ తోచడం లేదు. కనీసం వారికొక గుర్తింపు కార్డు, ప్రావిడెంట్ ఫండ్ పెట్టాలని కూడా తోచడం లేదు. బీడీ ఆకు తెంపే గిరిజనులు, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు రావాల్సిన బోనస్‌లు, చేయూత గురించి చర్చే లేదు. ఐదు లక్షలమంది యేడాదిలో మూడు నెలలు పని చేసినా, యేడాదికి సరిపోయే ఆధాయం నగదు సంపాదించుకునే మార్గాల్లో ఇదే ప్రధానమైంది. వారి ఊసే లేదు. 2004 నుంచి గత ఇరవై యేళ్ళుగా లక్షలాది విద్యార్థులు, యువకులు తెలంగాణ రాష్ట్రం వస్తే ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి అని అనుకున్నారు. వారి ఆశలు నెరవేరలేదు. పిహెచ్‌డి చేసినవాళ్ళు పోలీసు ఉద్యోగాలకు అప్లయ్ చేశారు. ఇదీ మన దుస్థితి. అన్ని యూనివర్శిటీలలో 75 శాతం దాకా అధ్యాపకులే లేరు. కనీసం 30 వేలమందికి లెక్చరర్లుగా, రీడర్లుగా అవకాశాలు ఉన్నాయి. దాంతోపాటుగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా ఉపాధికల్పన పెరుగుతుంది.

గల్ఫ్‌లో 35 లక్షలమంది ఉపాధి పొందారు. పొందుతున్నారు. అనగా సుమారు కోటిమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ వలసలపై ఆధారపడి బతుకుతున్నారు. వీరి సంక్షేమం కోసం ప్రత్యేకమైన ప్రణాళికలేమీ లేవు. వారు తెచ్చే విదేశీమారక ద్రవ్యం కేంద్రానికి, రాష్ట్రానికి ఎంతగానో ఉపయోగపడుతున్నది. అందులో సగమైనా, పావు వంతైనా వీరి సంక్షేమం కోసం, వీరి కుటుంబాల అభ్యున్నతి కోసం, జీవనభద్రత కోసం అక్కడికి వెళ్లివచ్చిన తర్వాత నూతన ఉపాధి, నైపుణ్యాలు సాధించుకోవడం కోసం ప్రత్యేక శిక్షణ, చేయూత, సబ్సిడీ మొదలైనవి వాటి గురించిన ఆలోచనే లేదు. కేరళలో ఈ విషయంలో కొంత చేస్తున్నారు. అది కూడా రాష్ట్రంలో చేయడంలేదు. ఎందువల్ల? ఎందువల్లంటే వీరంతా బీసీ, ఎస్సీ, ఎస్టీలు. పేదలు. ఈ విషయానికి వస్తే మొత్తం ఎన్నికల ప్రణాళికలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల నిర్లక్ష్యమే కనపడుతుంది. రైతుబంధు బీసీల కోసం పెట్టింది కాదు. ఇలా ఎన్నైనా చెప్పవచ్చు. పట్టణాల అభివృద్ధి, వికేంద్రీకృత అభివృద్ధిలో భాగంగా ప్రతి పట్టణానికి రింగు రోడ్డు, ఒక పారిశ్రామిక వాడ, అక్కడ ఉపాధి కల్పన అనే ఊసే లేదు. దీని ద్వారా వలసలను అరికట్టవచ్చు. చేపల కోసం చెరువులను, ప్రాజెక్టులను మత్స్యకారులకు కేటాయించడం ద్వారా ఉపాధి కల్పిస్తాము అనే ఊసే లేదు. వ్యవసాయంలో వరి పంట పెరుగుతున్నది. సంతోషిస్తున్నారు. పప్పు దినుసులు, వంట నూనెలు దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. వీటిని అభివృద్ధి పరచడం కోసం, ఉపాధి కల్పన కోసం చర్చే లేదు. విద్యుత్ వినియోగంలో సోలార్ విద్యుత్ ప్రాధాన్యత మాట వరుసకు కూడా చెప్పడం లేదు. లక్షలాది ఉపాధ్యాయ శిక్షణ పొందిన యువతరం, ఉన్నత విద్యావంతులు వారి సేవలను ఉపయోగించుకోవడానికి గౌరవ వేతనంతో కొన్ని ప్రణాళికలు చేపట్టి పని కల్పించడం ప్రభుత్వం బాధ్యత. ఈ విషయంలో ఏ పార్టీ మాట్లాడటం లేదు. ఉదాహరణకు ప్రత్యేక ఆసరా పథకం వలె నెలకు ఐదు వేలు తక్కువ కాకుండా పదివేల దాకా ఇస్తామని ఆయా శిక్షణ పొందిన ఉపాధ్యాయులను ఖాళీలున్న స్కూళ్ళలో 50 వేలమంది దాకా తీసుకోవచ్చు. తద్వారా స్కూళ్ళలో ఉపాధ్యాయులు లేని కొరత తీరుతుంది. వీరికి ఉపాధ్యాయ ఎంపికలో వెయిటేజి మార్కులు కలపడం వల్ల ఉత్సాహంగా పని చేస్తారు. ఉపాధ్యాయులను గ్రూపు-2 కన్నా కిందిస్థాయి ఉద్యోగులను, జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా ప్రతి ఆరు నెలలకొకసారి నియామకాలు చేపడితే చాలామందికి అవకాశాలు లభిస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు, ఒకే పరీక్షా పత్రంతో పరీక్షలు నిర్వహించడం ద్వారా మూడు, నాలుగు చోట్ల అభ్యర్థులు రాసే బాదరబంధీ తొలగించవచ్చు. అందరికీ ఒకే రకమైన మార్కులు కూడా ఉంటాయి. టెంత్, ఇంటర్ పరీక్షల వలె వీటిని అందరికీ ఒకటిగా ఒకేసారి, ఒకేరకమైన పరీక్షలు నిర్వహించడం అవసరం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ భారం తగ్గించడం అవసరం. నూతన ఉపాధి కల్పనలో భాగంగా యువకులకు బహుళార్థ శిక్షణ ఇచ్చి భారత రాజ్యాంగం విలువలు, నైతికత వ్యక్తిత్వ నిర్మాణం, ఆరోగ్యం, వైద్యం, ఆధునిక విద్య గురించి గతంలోని మలేరియా, కలరా వలె ఒక లక్షమందికి గౌరవ వేతనంతో ఉపాధి కల్పించవచ్చు. మనసుంటే మార్గం ఉంటుంది. అందరికి సంబంధించిన ప్రజల సొమ్మును కొందరికే దానం చేస్తున్నారు. ముఖ్యంగా రైతుల రుణమాఫీ, రైతుబంధు నిజంగా వ్యవసాయం చేసే కౌలుదారులకు అందడం లేదు. రైతుబంధు మానేసి ఎవరైతే భూమి మీద కౌలు చేస్తున్నారో వారికి మాత్రమే కౌలుబంధు ఇవ్వడం వల్ల నిజమైన పేదలకు అందుతుంది. అసంఘటిత కార్మికులకు, కూలీలకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతా ఏర్పాటు చేసి అన్ని సబ్సిడీలను ఆయా పథకాల నగదును ఇందులో జమచేసి అన్నిటికీ ఆధార్ కార్డ్ వలె సమగ్రంగా ఉపయోగపడేవిధంగా ఈ స్కీమును ప్రవేశపెడితే ప్రజల పొదుపు పెరుగుతుంది. ప్రజలకు భరోసా పెరుగుతుంది. 2003లో కేంద్రంలో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రభుత్వాల మార్పుతో అక్కడే ఆగిపోయింది. వెస్ట్ బెంగాల్‌లో దీన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకాన్ని అమలు పర్చడం ద్వారా పనిచేసే ప్రజలందరు ఒక పరిధిలోకి వస్తారు. కనీస జీవన భద్రత ఏర్పడుతుంది. ఐదు లక్షలు రూపాయలు ఇన్సూరెన్స్ వంటివి కూడా దీని ద్వారానే ఇవ్వవచ్చు. 2004లో అనేక పార్టీలు ఎన్నికల ప్రణాళికలో ఏం చేర్చాలని విద్యావంతులు, మేధావులను వ్యక్తిగతంగా అడిగేవారు. ఇప్పుడు తమకు తామే నిర్ణయించుకుంటున్నారు. అప్పుడు పనికివచ్చిన మేధావులు ఇప్పుడు పనికిరాకుండా పోయారు. అందువల్ల రాజకీయ ప్రయోజనాలు తప్ప, ఓటు బ్యాంకు ప్రయోజనాలు తప్ప, సామాజిక ప్రయోజనాలు, సామాజిక అభివృద్ధి, సంపద పెంపు సంబంధించిన అంశాలు ప్రధాన పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలో లేకుండా పోయాయి. ఇదొక దురదృష్టకర పరిణామం. ఇప్పటికైనా ఆయా పార్టీలు ఆయారంగాల నిపుణులను సంప్రదించి సంపద పెంపు గురించి, ఉపాధి కల్పన గురించి, అసంఘటిత ప్రజల జీవన భద్రత గురించి ఉన్నత విద్యావంతులకు ఉద్యోగకల్పన గురించి ఆలోచనలను సేకరించడం ఎంతో అవసరం.

**బి ఎస్ రాములు**

# విపణి వీధిలో ...

సర్వాధికారై
సర్వమానవ కళ్యాణమై
సర్వాస్త్ర భూషితై
సత్యమేవ జయతే అంటూ ధర్మశాస్త్రంలో
న్యాయం లిఖితమైంది!
శాస్త్రకోవిదుడు చదువుతాడు
చిగురించిన మెదడు
రెమ్మ కొమ్మలై విస్తరిస్తుంది
ధర్మక్షేత్రంలో ఒక విశ్లేషణ
చట్టసభల్లో ఒక సమర్పణ
సభాస్థలిలో ఒక సారాంశం
న్యాయం వివిధాలై
సవ్య అపసవ్య భ్రమణం!
న్యాయం తర్ఫీదైన మర్కటం
తీగపై నడుస్తుంది
గెంతుతుంది దూకుతుంది
భువిలో సర్కస్ చేస్తుంది
కళను ఆస్వాదించిన చేతులు
బహుమతిగా డబ్బు విసిరిన చోట
రెండు కాళ్ళపై నిలబడి
వినయంగా నమస్కరిస్తుంది!
న్యాయం శిక్షణైన గంగిరెద్దు
అందంగా అలంకరణై
కలవారింట కొసేపు చిందులేసి
అయ్యగారికి దండమై
మోకాళ్ళపై నమస్కరించి
పారితోషికం అందాక



దీవెనై తలూపుతుంది!
న్యాయం ధనాఢ్యుడి పాదాల చెంత
పెంపుడు శునకమై పొదుగుతుంది!
ధనహీనుడిపై బడి
జాతి జాగిలమే
కండను పెకలిస్తుంది!
న్యాయం ఒకచోట దృశ్యం
ఒక చోట అదృశ్యం
ఒక చోట కొనుగోలు
ఒక చోట అమ్మకం !

– అడిగోపుల వెంకటరత్నమ్

# జనసేనలో చేరిన వైసీపీ నేత వర్ధనపు ప్రసాద్



నరసాపురం, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన నరసాపురం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, వైసీపీ నాయకుడు వర్ధనపు వరప్రసాద్ వైసీపీని వదిలి సుమారు 200 మంది అనుచరులతో గురువారం జనసేన పార్టీలో చేరారు. నరసాపురం నియోజకవర్గంలో ప్రముఖ వ్యాపారవేత్తగా రాజకీయ అనుభవజ్ఞుడిగా పేరుపొందిన వర్ధనపు వరప్రసాద్ జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, జనసేన- తెదేపా సమన్వయ కమిటీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ పిఏసి చైర్మన్, జనసేన - టీడీపీ రాష్ట్ర సమన్వయ కమిటీ అధ్యక్షుడు నాదెండ్ల మనోహర్ సమక్షంలో కాకినాడలో జరిగిన పార్టీ సమావేశంలో 200 మంది అనుచరులతో వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నాదెండ్ల మనోహర్ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని ఎన్నికలలో పార్టీ ఘన విజయం సాధించే దిశగా పనిచేయాలని నాదెండ్ల మనోహర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, కాకినాడ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ఆరిమాని గంగమ్మ తల్లి పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం కుమార్తె మరియు రాష్ట్ర మహిళ నాయకురాలు కృపా లక్ష్మి



ప్రజా పాలన,( ఎస్ఆర్ పురం- ప్రతినిధి):గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎస్ ఆర్ పురం మండలం తయ్యూరు పాయకట్టు ఇలవేల్పు అయిన శ్రీ ఆరిమాని గంగమ్మ తల్లి దసరా ఉత్సవాలు ఆరవ రోజు రోజు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృపా లక్ష్మి పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ నిర్వహకులు ప్రసాద్ రెడ్డి మరియు ఆలయ చైర్మన్ లింగారెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదలను అందజేశారు. అనంతరం పుష్పయాగం లో పాల్గొని వివిధ రకాల పుష్పాలతో అమ్మవారి ఆలయ చుట్టూ ఊరేగింపు గా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వెంకటచలపతి ఆచార్యులు అమ్మవారి ఆలయంలో నీల గణపతి హెూమం, కుంకుమార్చన నిర్వహించారు. మధ్యాహ్నం గుడి ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సరస్వతి దేవి అలంకారములు గ్రామ పురవీధుల్లో అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారి అభిషేకానికి పార్థసారథి రేవతి కుటుంబ సభ్యులు మరియు మధ్యాహ్నం అన్నదానానికి బుజ్జమ్మ, మునస్వామి నాయుడు, కవిత,ధనుంజయ నాయుడు, శ్వేత,దేవరాజు నాయుడు, ఉభయ దారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిత జనార్ధన్, సర్పంచ్ దామోదర్ నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు, వైసీపీ నాయకులు ,కార్యకర్తలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రులు 6వ రోజు



గుడివాడ : విజయదశమిని పురస్కరించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు 5వ రోజు శుక్రవారం అమ్మవారు పలు దేవలయాలలో శ్రీసరస్వతిదేవి రూపాలలో దర్శనమించారు

**శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో...**

స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానముఃలో శ్రీ దేవి శరన్నవరాత్ర మహెూత్సవాలల్లో భాగంగా అమ్మవారు శ్రీ సరస్వతి అవతారంలో దర్శినమిచ్చారు. దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ చందరాల హరిరాంబాబు, కార్యనిర్వహాణాధికారి షణ్యగం నటరాజన్, కమిటీ సభ్యుల నేతృత్వంలో అమ్మవార్కి ప్రత్యేకపూజలు నిర్వహించారు.


**శ్రీ గౌరీశంకరస్వామి వారి దేవస్థానంలో...**

స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకరస్వామి వారి దేవస్థానములో శ్రీసరస్వతిదేవిగా భక్తులకు దర్శినమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ పంచకర్ల వెంకట్, సభ్యులు, షణ్యగం నటరాజన్, పట్టణ ప్రముఖులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

**శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానములో...**

గుడివాడలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానములో శ్రీ దేవి శరన్నవరాత్ర మహెూత్సవలల్లో భాగంగా అమ్మవారు శ్రీ సరస్వతి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మ వార్కి విశేషపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అభివృద్ధి కమిటి చైర్మన్ దుడ్డు చిన్నా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు),ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి: జనసేన ఆర్‌కె




గుడివాడ : అత్యవసర పరిస్థితుల్లో పట్టణానికి చెందిన శారదకి అపరేషన్ నిమిత్తం కావలసిన రక్తని అందించిన జనసేన సైనికుడు తేనెల ప్రభు ప్రాణదానం చేయడం అభినందనీయమాని జనసేన నాయకుడు డా॥మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో పట్టణానిక చెందిన శారద రక్త అవసరం అవడంతో ఫోనులో సంప్రదించడం జరిగిందన్నారు. అమె అవసరమైన రక్తని జనసేన నాయకుడు తేనెల ప్రభు రక్తదానం చేశారన్నారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే నినాదంతో గుడివాడ పట్టణంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి యువత సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. యువత లేనిపోని అపోహాలు విడనాడి రక్తదానం చేసే ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి.ఆర్ షాపింగ్ మాల్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సినీ నటి మెహరీన్



పల్నాడు జిల్లా నరసరావుపేట అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేటలో అట్టహాసంగా ఎం.బి.ఆర్ షాపింగ్ మాల్ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన. -నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , సినీ నటి మెహరీన్ . నరసరావుపేట పట్టణంలోని కోట సెంటర్ వద్ద ఎం.బి.ఆర్ షాపింగ్ మాల్ ను శుక్రవారం నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , సినీ నటి మెహరీన్ ముఖ్య అతిథులుగా హాజరై ఎంబిఆర్ షాపింగ్ మాల్ ను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి మాట్లాడుతూ ఎం.బి.ఆర్ షాపింగ్ మాల్ నరసరావుపేటకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థలు తమ ప్రాంతానికి రావడం వల్ల కొత్త కల వచ్చిందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కూడా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి విభిన్న వస్త్రాలు ఇప్పుడు నరసరావుపేటలో కూడా లభిస్తాయని అన్నారు. ప్రజలంతా షాపింగ్ మాల్ వచ్చి తమకు కావాల్సిన ఐటమ్స్ అతి తక్కువ ధరలకు అని ఫ్యామిలీలో అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల స్టైల్స్, డిజైన్స్ పొందేలా ఎంబిఆర్ సేవలందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు ఎంపీపీ, మండల కన్వీనర్ షాపింగ్ మాల్ మరియు ఎండి, చైర్మన్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బొలెరో, ద్విచక్రవాహనం, ఢీ యువకుడు మృతి



బ్రహ్మంగారిమఠం ప్రజాపాలన ప్రతినిధి: కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం జెడ్ ,కొత్తపల్లి సమీపంలో శుక్రవారం ఉదయం బొలెరో వాహనం, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన జరిగింది,ఈ ప్రమాదంలో బ్రహ్మంగారిమఠం మండలం ఆర్. గొల్లపల్లి గ్రామానికి చెందిన బావురయ్య పెద్ద కుమారుడు, పాలకొండయ్య(18) గా, గుర్తించారు పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ కు తరలించామని ఎస్సై విద్యాసాగర్ కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నామని తెలిపారు

# కనీస వేతనాలను నిర్ధారించిన కార్మికశాఖ

గుంటూరు జిల్లా ప్రతినిధి : రాష్ట్రంలో దుకాణాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, ఫ్యాక్టరీల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు 2023 అక్టోబరు నుంచి 2024 మార్చి 31 వరకు అమలు చేయాల్సిన కనీస వేతనాలను నిర్ధారిస్తూ అన్ని జిల్లాల కార్మిక శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ ఎం.వి. శేషగిరిబాబు రెండు రోజుల క్రితం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్వల్ప పెరుగుదలలో కనీస వేతనాలను నిర్ధారిస్తూ ఈ ఆదేశాలు ఇస్తుంటారని కార్మికశాఖ అధికారులు వెల్లడించారు. కనీస వేతనం రూ.600 ఇవ్వాలన్న కార్మిక సంఘాల డిమాండ్ ఇంతవరకు అమలు నోచుకోవడంలేదు. సమాన పనికి సమాన వేతనం ప్రకారం కనీసవేతనాలు రూ.26 వేలు ఇవ్వాలన్న సుప్రీం తీర్పును కూడా ఇంత వరకు ప్రభుత్వం అమలు చేయడం లేదు.










# పాత పెన్షన్ సాధనకై యుటిఎఫ్ నిరవధిక నిరాహార దీక్షలు



గుడివాడ : రాష్ట్ర సంఘం పిలుపు మేరకు స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో పాత పెన్షన్ సాధనకై నిరవధిక నిరాహార దీక్షలను శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు పారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బోడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్బంధంగా అమలు చేయ తలపెట్టిన జీపిఎస్, సిపిఎస్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. పాత పెన్షన్ ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాదయాత్ర లొ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కార్యదర్శి టి. సీతారామయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నున్న ఆంజనేయులు, యుటిఎఫ్ నాయకులు నీలం ప్రభాకర్, లంకా నరేంద్ర, ఎ.వరలక్ష్మి, సిఐటియు నాయకుల ఆర్.సి.పి రెడ్డి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇద్దరు చిన్నారులు

## పరామర్శించిన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి.)బినరసరావుపేట మండలంలోని గోనెపూడి గ్రామంలో చెరువులో ప్రమాదవశాత్తు ఇద్దరు చిన్నారులు మణికంఠ (10) నవీన్ కుమార్ (8) మృతి చెందిన విషయం తెలిసిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసరావుపేట ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని మార్చురీలోని మృతదేహాలను పరిశీలించారు. ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన చిన్నారుల తల్లిదండ్రులను డా.గోపిరెడ్డి పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ, మండల కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.












# పట్టణంలో అభివృద్ధిని ప్రజలందరూ గమనిస్తున్నారు: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను





జగ్గయ్యపేట అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధిపట్టణం కోదాడ రోడ్డు బి కన్వెన్షన్ నందు ఏర్పాటుచేసిన వైఎన్ఆర్సిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైఎన్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ,జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీల కులు నూతలపాటి హనుమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని దీనిని చూసి టిడిపి వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి అన్నారు. తద్వారా తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కడ పార్టీకి మంచి పేరు వస్తుందేవో అనే అక్కసుతో అడుగడుగునా కేసులు వేస్తూఆటంకాలు కల్పిస్తున్నారని అన్నారు. జగ్గయ్యపేట లో జరిగిన అభివృద్ధికి నాడు ప్రభుత్వంలో ఎలా ఉంది నేడు ప్రభుత్వంలో ఎలా ఉందో మార్పు ను ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. వారు ఎన్ని ఆ టంకాలు కల్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామన్నారు. ఇప్పటికే పట్టణ ప్రజల చిరకాల వాంఛ ఆయన ప్యాసింజర్ రైలు గురించి ఢిల్లీ వెళ్లి అక్కడి రైల్వే శాఖ మంత్రి మరియు రైల్వే శాఖ చైర్మన్ గారితో మాట్లాడటం జరిగిందన్నారు. అతి త్వరలో ప్యాసింజర్ రైలు వస్తుందని తెలిపారు. పర్యాటక కేంద్రంగా 5 కోట్ల రూపాయలతో ఊర చెరువు అభివృద్ధి,75 లక్షలతో షాది ఖానా ఏర్పాటు,2.5 కోట్ల రూపాయలతో టీటీడీ కల్యాణ మండపం నిర్మాణం,14 కోట్ల రూపాయలతో ఫోర్ లైన్ నిర్మాణం,3 కోట్ల రూపాయలతో ప్రభుత్వ హాస్పిటల్స్ అభివృద్ధి,కోటి రూపాయలతో 2 నూతన అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు తదితర అభివృద్ధి పనులను ఇప్పటికే చేపట్టడం జరిగిందన్నారు అలాగే పెనుగంచి ప్రోలు మండలంలో మూడు కోట్ల రూపాయలతో త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి పంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు

అలాగే వత్స వాయి మండలంలో నాలుగు కోట్ల రూపాయలతో త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. పట్టణంతో పాటుగా గ్రామాలలో నూతన సచివాలయాలు,అర్బన్ హెల్త్ సెంటర్లు, సొసైటీ భవనాలు ఆర్బీకేలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. వీటన్నిటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, రాష్ట్ర సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్, పార్టీ పట్టణ/మండలల అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, మండవ శ్రీనివాస్ గౌడ్,కనకపుడి భాస్కరరావు,గుత్తా శంకర్రావు,రేఖ వెంకటేశ్వరరావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు సంపత్ విజిత,జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్,జిల్లా ,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,సొసైటీ అధ్యక్షులు ,సచివాలయ కన్వీనర్లు,పట్టణ/మండల మహిళా సమైక్య అధ్యక్షురాళ్లు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొన్నపల్లిలో తెదేపా నేతల ప్రజావేదిక



నరసాపురం, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి దొడ్డి దారిన అరెస్టు చేసిన విధానాన్ని ప్రజల్లోకి తీసుకు వెళుతూ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా వేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నరసాపురం పట్టణంలోని పొన్నపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు ఎంఏ షరీఫ్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ ప్రజా వతిరేక విధానాలను, చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసిన విధానాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉంటూ వైసీపీ ప్రభుత్వ అక్రమాలను ఎండగడుతున్న చంద్రబాబుకు ప్రజల నుంచి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని ముఖ్యమంత్రి జగన్ ఆయనపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం దుర్మార్గ చర్యని దీనిని ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజులలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, పొన్నాల నాగబాబు, మల్లాడి మూర్తి, బర్రె మురళి, సంకు భాస్కర నాయుడు, నందా రామకృష్ణ, షేక్ హుస్సేన్, కొలచన శ్రీ పద్మ, బోరా చిన్నాయమ్మ పలువురు పార్టీ నాయకులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## శాలివాహన కుమ్మర్ల అన్నదాన సత్రం శంకుస్థాపన కార్యక్రమం

**ముఖ్య అతిథిగా నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి.): కోటప్పకొండ వద్ద శ్రీ త్రికోటేశ్వర కుమ్మర్ల అన్నదాన సత్రం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు శాలివాహన కుల పెద్దలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో కోటప్పకొండ వద్ద శ్రీ త్రికోటేశ్వర కుమ్మర్ల అన్నదాన సత్రం కొరకు 35 సెంట్లు కేటాయించడం జరిగిందని వచ్చే తిరునాళ్ల కల్లా భవనం నిర్మాణం పనులును సాధ్యమైనంతవరకు పూర్తి చేయాలని నిర్మాణం కొరకు మా వంతు సహాయ సహకారాలు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాష్ట్ర శాలివాహన కుమ్మర్ల కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం గారు, వసంత రావు గారు, అశోక్ గారు, గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు, కోశాధికారులు, వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కుల పెద్దలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు అరెస్టుతో జగన్ రెడ్డి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టాట్

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి. )రాష్ట్రంలో జగన్ ఆడుతున్న వికృత క్రీడకు త్వరలోనే ప్రజలంతా ఏకమై చెక్ పెట్టబోతున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. నరసరావుపేట 11వ వార్డులో 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా??చదలవాడ తప్పుడు కేసులు,తప్పుడు ఆరోపణలతో 40 రోజులుగా చంద్రబాబును జైల్లో పెట్టారన్నారు. చంద్రబాబు బయటికొస్తే తమకు శంకరగిరి మాన్యాలు తప్పవని జగన్ రెడ్డి గుర్తించారు. అందుకే కేసును ఆలస్యం చేసి చంద్రబాబును జైల్లోనే ఉంచాలని జగన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని అన్నారు. 40 రోజులుగా ఒక్క ఆధారం కూడా కోర్టులకు చూపించలేదని జగన్ రెడ్డి వ్యవస్థలను చేతుల్లో పెట్టుకుని పోలీసులను పావులా వాడుకుంటున్నారన్నారు. డాక్టర్ల నివేదికను కుటుంబ సభ్యులకు,కోర్టులకు ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబును అరెస్టు చేసి జగన్ రెడ్డి పొందుతున్న వికృతానందం ఎన్నో రోజులు ఉండదని గుర్తుంచుకో అని హెచ్చరించారు. భువనేశ్వరికి సంఘీభావం తెలిపేందుకు వస్తే కేసులు పెట్టడం దేనికి నిదర్శనం అన్నారు. రాజమండ్రిలో అడుగు పెట్టడానికి వీల్లేదని తెలుగుదేశం నేతలకు నోటీసులిస్తున్నారన్నారు. వ్యవస్థల్ని నాశనం చేస్తూ,ప్రజల హక్కుల్ని హరిస్తూ జగన్ రెడ్డి టెర్రరిస్టులా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. చంద్రబాబును జైల్లో పెట్టిన నాడే వైసీపీ కౌండ్ డౌన్ స్టార్ట్ అయిందని చంద్రబాబుకు ఏదన్నా జరిగితే జగన్ రెడ్డే బాధ్యత వహించాల్సి వస్తుందని డా.చదలవాడ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,క్లస్టర్,యూనిట్ ఇంఛార్జిలు,పట్టణ,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాబు కోసం మేము సైతం అటూ తెలుగు యువత ర్యాలీ




పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి.): సైకోని తొక్కి పట్టి నార తీసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధమైపోయారని,సైకోని సాగనంపి.. సైకిల్ పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుకునేందుకు ఏకమవుతున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. బాబు కోసం మేము సైతం అంటూ నరసరావుపేట పట్టణంలోని ఎన్జీవో కాలనీ నుండి పార్టీ కార్యాలయం వరకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చిన్న బాబు ఆధ్వర్యంలో యువత ర్యాలీ చేపట్టారు. యువతతోనే రాష్ట్ర అభివృద్ధి సాకారమవుతుందని,అటువంటి యువతను పోలీసులతో నిర్బంధించాలనుకుంటే తీవ్ర పరిణామాలుంటాయని డా.చదలవాడ హెచ్చరించారు. యువత చేపట్టిన ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు. అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల నిర్బంధాన్ని ఛేదించుకుంటూ ర్యాలీ కొనసాగించారు. జగన్ రెడ్డి అరాచకానికి,నియంతృత్వ విధానాలకు పోలీసులు వంత పాడడం దుర్మార్గం అన్నారు. శాంతియుతంగా చేపట్టే ర్యాలీలను అడ్డుకుని పౌర హక్కుల్ని జగన్ రెడ్డి కాలరాసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ యువతను ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు చంద్రబాబు అహర్నిశలు శ్రమించారన్నారు. దేశ,విదేశాల్లో కాళ్లకు చక్రాలు కట్టుకుని తిరిగి పెట్టుబడులు రప్పించారన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేశారు,యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. కానీ జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో పరిశ్రమల్ని తరిమేసి పెట్టుబడుల్ని దూరం చేసి ఉద్యోగాలు దూరం చేశారు విమర్శించారు. చివరికి లక్షల వేతనాలు పొందేలా యువతకు శిక్షణ ఇచ్చిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలపైనా నిందలేసి చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డిని తొక్కి పట్టి నార తీయడం తథ్యమని డా.చదలవాడ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు,డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు,నల్లపాటి రాము, డాక్టర్. కడియాల లలిత్,కుమ్మేత కోటి రెడ్డి,కుర్రి శివారెడ్డి,శాఖమురి మారుతి తెలుగు యువత, పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిజం గెలవాలి యాత్రను జయప్రదం చేయాలి



భీమవరం, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుపై భీమవరం నియోజవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ ఆధ్వర్యంలో బాబుతో నేను కరపత్రాల పంపిణీ కార్యక్రమం నరసయ్య అగ్రహారం 4 వార్డులో పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడంతో ఆందోళనకు గురై మరణించిన కుటుంబాల వారిని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్రతో పరామర్శించ నున్నారని ఈపర్యటనను తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ కేసుల నుండి న్యాయస్థానాలలో ఉపశమనం కలగనుందనిదని చంద్రబాబును జైలులో పెట్టడంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహావేశలతో ఉన్నారని రానున్న ఎన్నికలలో జగన్ కు తగిన గుణపాఠం చెప్పనున్నారన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, నాయకులు మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమాబేగం, ఎండి షబీనా, ఎండి నౌషాద్, చల్లబోయిన సుబ్బారావు, చల్లబోయిన గోవింద్, నేదునూరి గంగాధర్ తిలక్, లంకి చిన్ని, విజ్జురోతు రాఘవులు, విజ్జురోతు త్రిమూర్తులు, పడమట సోమేశ్వర రావు, దొంగ వెంకటేశ్వరరావు, నల్లం గంగాధర్, పడమట నరసింహమూర్తి, యలమంచిలి శ్రీనివాస్, కంభంపాటి బాబ్జి గవర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ



నరసాపురం, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : శరన్నవరాత్రుల సందర్భంగా మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని శుక్రవారం యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ ఆదికేశవ ఏంబెరుమన్నారు కోవెలలో దర్శనం కొరకు వచ్చిన భక్తులకు మజ్జిగ వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, కాపు వనిత క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కాపు వనిత క్లబ్ ద్వారా సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక సేవలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. కాపు వనిత క్లబ్ ప్రెసిడెంట్ పుప్పాల ఉమామహేశ్వరి, సెక్రటరీ బండి నాగవెంకట స్వర్ణలత లు మాట్లాడుతూ భవిష్యత్తులో కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల ఉషాకమల, పుప్పాల శశికళ, సుంకర రాజకుమారి, రంగనీడి భరణి, పుప్పాల జ్యోతి, గంటా వెంకటరమణ, కంబాల వెంకట లక్ష్మి, తోట భారతి, తోట అరుణ, తోట హేమలత, మంచెం దుర్గ భవాని, వలవల సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎమ్.ఆర్.ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు ఐదుగురు లబ్ధిదారులకు రూ.5.38 లక్షలు మంజూరుచేశారు. ముప్పాళ్ళ గ్రామానికి చెందిన రావూరి సత్యనారాయణ కు రూ.65 వేలుచింతల పాడు గ్రామానికి చెందిన చింతకాయల శివకుమారి కి రూ.3.50 లక్షలు.. కీసర గ్రామానికి చెందిన కుక్కల సీత కు రూ.1.30 లక్షలు నందిగామ కృష్ణ నగర్ కు చెందిన బి మహాలక్ష్మి కి రూ.8 వేలు.. అనాసాగరంకు చెందిన నల్లా లక్ష్మీరాజ్యం కు రూ.55 వేలుమంజూరు కంచికచర్ల మండలం వేములపల్లి గ్రామానికి చెందిన ఉపెల్లి జీవరత్నం (లారీ డ్రైవర్) రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా రూ.5 లక్షల వైయస్ఆర్ భీమా మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు అక్టోబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని తోటరాములపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు నిర్వహించారుఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఫలాలను గూర్చి ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత తెలుగుదేశం ప్రభుత్వానికి జగనన్న ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలన్నారు ఎవరి పాలనలో మంచి జరిగిందో తెలుసుకోవాలన్నారురాష్ట్రంలో 87% శాతం గృహాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డన్నారు. ప్రజల మొహాల్లో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన కొనసాగుతుందన్నారుగడపగడపకు - మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తెలిపిన సమస్యల ను సత్వరమే పరిష్కరించే విధంగా నిధులుకేటాయించడంతో పాటు.. సాంకేతిక కారణాలవల్ల పథకాలు రాని వారిని కూడా గుర్తించి పథకాలు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు

## వివేకానంద విద్యాసంస్థలలో ఘనంగా ఉచిత సామూహిక అక్షరాభ్యాసాలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల్లో ఈరోజు సరస్వతీ అమ్మవారి మూల నక్షత్రం పురస్కరించుకొని సంస్థ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్, బిందుమాధవి దంపతుల ఆధ్వర్యంలో ఉచిత సామూహిక అక్షరాభ్యాస శుభ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణలతో, గణపతి, సరస్వతీ అమ్మవారి పూజాధికకార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో 40 మంది చిన్నారులకు వారి తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించుకున్నారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ 2008 వ సంవత్సరం నుండి విలువలతో కూడిన విద్యను అందిస్తున్న మన వివేకానంద విద్యా సంస్థ ఎంతో మందిని ఉన్నతంగా ఇప్పటికే తీర్చిదిద్దిందని భవిష్యత్ లో మరింత మందిని తీర్చిదిద్దనుందని అన్నారు. ఈ సంవత్సరమే మొదటిగా ఈ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఏర్పాటు చేశామని, పిల్లలకు అక్షరాలు మొదటిగా దిద్దించి పిల్లల జ్ఞానసముపార్జనలో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ రఘురామ్ గారు ఇంతటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసి మాకు అన్ని వసతులు కల్పించి ఉచితంగా ఘనంగా మా పిల్లల అక్షరాభ్యాసం చేయించడం మాకు సంతోషాన్ని ఇచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి లక్ష్మీ తేజస్వి, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, వివేకానంద సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## జగన్ రాకతో... ప్రజాధనం దుర్వినియోగం: టిడిపి



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : జగనన్న చేదోడు పథకం కింద నాలుగో విడత కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరుకు రావడంతో ప్రజాధనం దుర్వినియోగం అయింది తప్ప ఒరిగింది ఏమీ లేదని టిడిపి నేతలు మండిపడ్డారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం టిడిపి నేతలు స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సభలో సీఎం జగన్ పెండింగ్ ప్రాజెక్టులైన వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం, ఎల్. ఎల్.సి. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనుల గురించి ప్రస్తావించకపోవడం కర్నూలు జిల్లా పై ఆయనకు ఉన్న ప్రేమ ఏ పాటిదో స్పష్టంగా అర్థమైందన్నారు. స్థానిక శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి హంద్రీ నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలన్న వినతి మినహాయిస్తే..! ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అడిగింది శూన్యమన్నారు. తనయుడు టికెట్ కోసం ఉన్న ఆరాటం అభివృద్ధిపై లేకపోవడం శోచనీయమన్నారు. ఎమ్మిగనూరు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాజులదిన్నె ప్రాజెక్టు నుండి ఎమ్మిగనూరు పట్టణానికి 86 కీ.మీ. మేరకు పైప్ లైన్ ద్వారా త్రాగునీటి ప్రాజెక్టును ఏ.ఐ.ఐ.బి. పథకము ద్వారా రూ.148 కోట్లు నిధులను టిడిపి హాయంలో మంజూరు చేయించడం జరిగిందని, అలాగే చేనేతల ఉపాధికై 2015 మే 2 న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేత బనవాసి గ్రామంలో టెక్స్ టైల్స్ పార్కు కోసం 91.31 ఎకరములను భూమి కేటాయించి నిధులు కేటాయిస్తే దీనిని ఇతర జిల్లాలకు వైసిపి ప్రభుత్వం తరలించిందని వీటి అమలుకు విన్నవించకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అసంపూర్తిగా ఉన్న నాగలదిన్నె బ్రిడ్జిని సీఎం జగన్ పూర్తి చేశారని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి చెప్పడంలో వాస్తవం ఏమాత్రం లేదన్నారు. నాగలదిన్నె బ్రిడ్జి పునర్నిర్మాణం కోసం కాంగ్రెస్ సహాయంలో.. అప్పటి కేంద్ర రైల్వే శాఖ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారి చొరవతో రూ.42 కోట్లు విడుదల చేయించిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలో..100 పడకల ఆసుపత్రి టిడిపి హాయంలోనే మంజూరు అయిందని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి అభివృద్ధి వరాలు కురిపించకుండా ఊకదంపుడు ప్రసంగం చేయడంతో ఒరిగింది జరిగింది ఏమీ లేదని దుయ్యబట్టారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు సహకారంతో.. మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారి నేతృత్వంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, మాసుమాన్ దొడ్డి శ్రీనివాసులు, తెలుగు మహిళా నాయకురాలు గోకారమ్మ, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె.యం.డి. అబ్దుల్ జబ్బార్,ఆఫ్గాన్ వలిభాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు దర్జీ మోషన్న,యస్.సాల్మన్, జాలవాడి ఏసన్న, పందికోన సురేష్, కె. తిమ్మాపురం గ్రామ నాయకులు కురువ వీరేష్, మార్కు తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎన్. కళాశాలకు " నేక్ ఏ ప్లస్" గుర్తింపు



నరసాపురం, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక వై.ఎన్ కళాశాలకు ప్రతిష్టాత్మక నేక్ సంస్థ ఏ ప్లస్ గుర్తింపును ప్రకటించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు తెలిపారు. స్థానిక వై.ఎన్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9, 10 వతేదీ లలో నేక్ పీర్ టీం సభ్యులు కళాశాలను పరిశీలించి వై.ఎన్. కళాశాలను ఏ ప్లస్ కళాశాలగా గుర్తించారని తెలిపారు. ఇప్పటివరకు నేక్ మూడుసార్లు ఏ గ్రేడ్ కళాశాలగా గుర్తింపు ఇవ్వగా ప్రస్తుతం నాలుగవ పర్యాయం 3.28 పాయింట్లతో ఏ ప్లస్ గ్రేడ్ కళాశాలగా గుర్తించడం ఆనందంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ చినమిల్లి అన్నారు. నేక్ పీర్ టీముకు చైర్మనుగా హిమాచల్ ప్రదేశ్ టెక్నికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య శషి కుమార్ ధిమెన్, న్యూఢిల్లీలోని జామియా మిల్లియా ఇస్లామియాకు చెందిన డీన్ ఆచార్య అఫ్తాబ్ ఆలంమ్ మెంబెర్ కోఆర్డినేటర్ గాను, జమ్మూ కాశ్మీరులోని బారాముల్ల గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య మొహమ్మద్ ఫరూక్ రాథార్ టీం మెంబెర్లుగా పాల్గొని కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌళిక వసతులను, క్వాలిటీ ఎడ్యుకేషన్ ను పరిశీలించి వై.ఎన్ కళాశాల ఉన్నతవిద్యా ప్రమాణాలతో నడపబడుతున్నదని ఈ కళాశాలకు డీమ్డ్ యూనివర్సిటీ అయ్యే అన్ని ప్రమాణాలు ఉన్నాయని వారు భావించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తంగా మూడు మైనారిటీ ఇనిస్టిట్యూషన్లకు ఏ ప్లస్ గ్రేడ్ కళాశాలలుగా గుర్తింపు పొందితే, నాన్ మైనారిటీ ఇనిస్టిట్యూషన్ గా వై.ఎన్. కళాశాల ప్రథమం కావడం విశేషమని రాష్ట్రం మొత్తంమీద అఫ్లియేటెడ్, ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలలు 38 ఉండగా వాటిలో నాలుగుసార్లు నేక్ గుర్తింపుకు వెళ్ళినవి చాలా తక్కువని వైఎన్ కళాశాల మొదటిస్థానంలో ఉండడం చాలా ఆనందించవలసిన విషయమని నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో 400 కళాశాలలు ఉండగా అందులో అటానమస్ స్టేటస్ ఉండి నాలుగోసారి నేక్ ఏ ప్లస్ గుర్తింపు పొందిన కళాశాల కావడం చెప్పుకోదగ్గ అంశమని అన్నారు. ఈ గుర్తింపుకు కళాశాల గవర్నింగ్ బాడీ మెంబెర్లు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది కృషి అభినందనీయమని పూర్వ విద్యార్థుల సహకారం మరువలేనిదని అందుకు గాను ప్రతి ఒక్కరికి పేరు పేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీరామారావు, ట్రెజరర్ పోలిశెట్టి శ్రీరఘు రామారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పి.వి. అప్పారావు, బి.ఈడి కళాశాల కరెస్పాండంట్ కానూరి స్వామినాయుడు, జూనియర్ కాలేజీ కరెస్పాండంట్ డాక్టర్ అందే రామనతీష్, గవర్నింగ్ బాడీ మెంబెర్లు సిహెచ్. రెడ్డప్ప ధవేజి, గుడివాడ సాయి రాధా కృష్ణ, సిహెచ్.వి.వి. సత్యనారాయణ మూర్తి, డాక్టర్ కే.ఎస్.పి.ఎన్. వర్మ, బళ్ల వెంకటేశ్వరులు, బి. సుబ్బారావు, ఆర్.వి.సుబ్బారావు, పి.జి డైరెక్టర్ డాక్టర్. నిమ్మల చింతారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ చింతపల్లి కనకారావు, బి. వెంకటరత్నం, ఐ.క్యు.ఎ.సి. కోఆర్డినేటర్ డా.జి.ఎస్.వి. ఎస్. సాయిబాబా, డాక్టర్ ఎ.వి. రమణ, బి. కబితరాణి, హెచ్.ఆర్.డి. డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, బి.ఇడి ప్రిన్సిపాల్ పి. శాంతి అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమర యోధులను గుర్తించుకోవాలి




వీరవాసరం, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలనే తలంపుతో భారత ప్రభుత్వం చేపట్టిన అమృత కలశ్ యాత్రను భీమవరం నియోజకవర్గంలో విజయవంతం చేయడం జరిగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం నందమూరి గరువు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన అమృత్ కలశ్ యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల్లో స్వాతంత్ర స్ఫూర్తిని నింపేందుకు భారత ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. దేశంలో విభిన్న సంస్కృతులు, వివిధ మతాలు, వివిధ భాషలు ఉన్నప్పటికీ దేశమంతా ఒకటేనని చాటి చెప్పడానికి ఈ అమృత్ కలశ్ యాత్ర ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మన ప్రాంతంలో మట్టిని, మన ప్రాంతంలో పండించిన బియ్యాన్ని రెండు కలశాల ద్వారా నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి పంపడం ఒక చరిత్రని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం సుందర్రాజు, ఎంపీడీవో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన టీడీపీ ఇంచార్జి వరుపుల సత్యప్రభ రాజా



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీలో గల దిబ్బలపాలెం 14వ వార్డులో వేంచేసియున్న శ్రీ సంతోషిమాత ఆలయం మరియు శ్రీకనక దుర్గమ్మ అమ్మవారి ఆలయాల్లో 11వ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సరస్వతి పూజా కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి వరుపుల సత్యప్రభ రాజా పాల్గొని 500 మంది విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని,అక్రమ కేసులు నుండి కడిగిన ముత్యంలా త్వరగా బయట పడాలని కోరుకుంటూ వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సంతోషి మాత ఆలయం వద్ద అజయ్,రంజిష్ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి,మీసాల సత్యం,కిలారి రామచంద్రరావు,కోరాడ కృష్ణమోహన్,పతివాడ రామకృష్ణ,వైబోగుల సుబ్బారావు,బెల్లాన శ్రీను,భజంతుల మణి తదితరులు పాల్గొన్నారు.

## తాను మరణిస్తూ ఎనిమిది మంది కుటుంబాలలో వెలుగులు నింపిన జనసైనికుడు మాతా లక్ష్మీనారాయణ

### జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర





జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు మాతా లక్ష్మీనారాయణ గత మూడు నెలల క్రితం దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. జనసేన పార్టీ పిఎసి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా గురువారం కాకినాడ ముత్తా క్లబ్ లో ఏర్పాటు చేసిన సభలో, శ్రీ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా మాతా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు సంతకం చేసి పంపిన 5 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును అందిచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించేలోపు సమాజానికి ఏదైనా మంచి చెయ్యాలనే అధ్యక్షులు వారి ఆలోచనను తన మనసులో నింపుకుని, యాక్సిడెంట్లో బ్రెయిన్ డెడ్ అయి తాను మరణిస్తూ మరో ఎనిమిది మందికి అవయవ దానం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాడు. మనం చేసే మంచి పనులే మనల్ని చిరంజీవిని చేస్తాయని మాతా లక్ష్మీనారాయణ నిరూపించాడు అని అన్నారు. తర్వాత వారి కుటుంబ ఆర్థిక స్థితిగతులు, మరణానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించిన వాలంటీర్ పవన్ కుమార్ నీ కూడా అభినందించారు. తర్వాత వారి కుటుంబ సభ్యులతో మాట్లాడిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర వారికి ధైర్యం చెబుతూ జనసేన పార్టీ వారి కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ విప్ గ్రంధి




వీరవాసరం, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం నందమూరి గరువు గ్రామపంచాయతీ పరిధిలో సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని చిన్నపాటి అనారోగ్య సమస్యలు తలెత్తినా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉచిత వైద్యాన్ని పొందే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారని అన్నారు. బీపీ ,షుగర్, ఈసీజీ వంటి అనేక పరీక్షలను ఉచితంగా చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజేస్తున్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో వైద్యాన్ని మరింతగా ప్రజలకు దగ్గర చేసేందుకు వైయస్సార్ హెల్త్ క్లినిక్కులను ఏర్పాటు చేయడం జరిగిందని పేద ప్రజలకు ఉచితంగా వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో కార్పొరేట్ వైద్యం అందించడం జరుగుతుందన్నారు. వైద్య పరంగా ప్రభుత్వం అనేక విధాలుగా ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, తాసిల్దార్ ఎం సుందర్రాజు, ఎంపీడీవో జ్యోతి, గ్రామ సర్పంచ్ మేకల వెంకటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, చికిలే మంగ తాయారు, గూడూరి ఓంకార్, నూకల కనకారావు, మానుకొండ ప్రదీప్, పోలిశెట్టి దాసు, బోనం పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎందుకీ నిర్లక్ష్యం .. సాధారణ ప్రజలు అంటే లెక్క లేదా..?

కార్వేటినగరంప్రజాపాలన ప్రతినిధి : మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రం నందు వైద్య సిబ్బందికి సాధారణ ప్రజలు అంటే లెక్క లేకుండా పోతుంది. శుక్రవారం ఉదయం మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తికి ప్రమాదవశాత్తు చేతి వద్ద తీవ్రమైన గాయం కాగా వెంటనే తీవ్రమైన రక్తస్రావంతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడ వైద్య సిబ్బంది తీవ్రమైన నిర్లక్ష్యంతో తిరిగి వెనకకు పంపించేశారు. ఆసుపత్రి సమయం పది గంటల వరకు ఎవరికీ వైద్యం చేయమని , ఎలాంటి సంఘటనలు ఎదురైనా తమకు సంబంధం లేదని, దిక్కున చోట చెప్పుకో పో అని తీవ్రమైన పురుష పదజాలంతో ఆ వ్యక్తిని తిరిగి పంపించేశారు. తీవ్రమైన రక్తస్రావంతో ఉన్న ఆ వ్యక్తి పక్కనే ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేసుకుని తన బాధను మొత్తం మీడియా సభ్యులకు తెలియజేశారు.

## అశోక్ గల్లా నెక్ట్స్ నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్.!




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కాంపౌండ్ నుంచి టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అశోక్ గల్లా కోసం తెలిసిందే. తాను తన మొదటి చిత్రం "హీరో" తోనే మంచి హిట్ ని అందుకోగా ఆ సినిమాతో తన స్టోరీ సెలక్షన్ కూడా ఎలా ఉ ంటుందో తెలిపాడు. ఇక ఈ చిత్రం తర్వాత తన రెండో చిత్రాన్ని దర్శకుడు అర్జున్ జంధ్యాల తెరకెక్కిస్తుండగా టాలెంటెడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథని అందించాడు. పైగా ఈ సినిమా నుంచి ఫస్ట్ టీజర్ కూడా మంచి ఆసక్తి రేకెత్తించగా దీనితో అయితే అశోక్ సరికొత్త అవతార్ లో కనిపించాడు. ఇక మేకర్స్ లేటెస్ట్ గా ఇంకో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ని అందించారు. దీనితో దీనితో ఈ సినిమా విలన్ ని పరిచయం చేస్తున్నట్టుగా అనిపిస్తుంది. మరి ఈ అంశంపై పవర్ ఫుల్ మ్యాన్ అంటూ ఓ వ్యక్తి పోస్టర్ పెట్టి రేపు ఉదయం 10 గంటల 35 నిమిషాలకి దీనిని రివీల్ చేస్తున్నట్టుగా తెలిపారు. మరి ఆ నటుడు ఎవరో చూడాలి.

## శిల్పాశెట్టితో రాజ్ కుంద్రా విడాకులా



శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా ట్విటర్లో పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట సంచలనంగా మారింది. 'మేము విడిపోయాం. దయచేసి ఈ కష్ట సమయం నుంచి బయటపడేందుకు కొంత సమయం ఇవ్వండి అని ట్విటర్లో రాసుకు రావడం బాలీవుడ్ సమా అంతటా హాట్ టాపిక్ గా మారింది. ఈరకమైన రాతతో పాటు గుండె ముక్కలైన ఎవెూజీని జోడించాడు. సరిగ్గా అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఈ ట్వీట్ చేసి సంచలనం రేపాడు. దీంతో నెటి జనులు షాక్ అయ్యారు. సడెన్ గా ఇలాంటి ట్వీట్ పెట్టాడేంటి? అని అంతా ఆశ్చర్యపో తున్నారు. శిల్పాశెట్టి -రాజ్ కుంద్రా విడిపోతున్నారా? అన్న వార్త మీడియా అంతటా దావానా లా వ్యాపించింది. ఇద్దరు సఖ్యంగానే ఉ న్నారుగా? కొత్తగా కలతలేవైనా చోటు చేసుకోవడంతో ఈ రకమైన నిర్ణయం ఏదైనా తీసుకు న్నారా? అంటూ ఫిలిం సర్కిల్స్ లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అయితే ఈ ట్వీట్ వెనుక బాధకరమైన ఉ ద్దేశం ఏంటి? అన్నది క్లారిటీ లేదు. ఎక్కడా శిల్పా శెట్టితో విడిపోతున్నట్లు గానీ.. గొడవపడినట్లు గానీ చెప్పలేదు. మరి నిజంగా రాజ్ కుంద్రా విడిపోయేది శిల్పతో నా? ఇంకేదైనా విషయంలోనా? అన్నది క్లారిటీ రావాలి. అయితే రాజ్ కుంద్రా కొన్ని నెలలుగా ముఖానికి మాస్క్ వేసుకుని బయట తిరుగుతోన్న సంగతి తెలిసిందే. గుమ్మం దాటి బయటకు రావాలంటే ముఖానికి మాస్క్ ఉ ండాల్సిందే. ముంబై వీధుల్లో అలా మాస్క్ వేసుకుని కనిపించిన వ్యక్తి ఒకే ఒక్కడు రాజ్ కుంద్రా. నీలి చిత్రాల కేసులో బెయిల్ పై బయటకు వచ్చిన దగ్గర నుంచి కుంద్రా అలాగే తిరుగుతున్నా డు. ఈనేపథ్యం తో కుంద్ర విడిపోయేది మాస్క్ తోనా? ఆ కారణంగానే అలాంటి ట్వీట్ చేసాడా? లేక శిల్పాశెట్టితో నిజంగానే కటీఫ్ అవుతుందా? అన్నది సస్పెన్స్ గా మారింది. ప్రస్తుతం రాజ్ కుంద్రా తన జీవితాన్ని 'యూటీ 69' టైటిల్ బాలీవుడ్ లో తెరకెక్కిస్తున్నారు. ఈసినిమా ప్రచారంలో భాగంగా స్టేజ్ పై ఒకే ఒక్కసారి ఆ మాస్క్ తొలగించి జనాలకి కనిపించాడు. మళ్లీ ఇంతవరకూ అలాంటి ఛాన్స్ తీసుకోలేదు.

## అత్యాశకి వెళ్లను అంటోన్న బాస్ పార్టీ బ్యూటీ



మనిషి ఆశాజీవి అంటారు... రూపాయి ఉంటే ఇంకో రూపాయి కావాలి అనుకోవడం... కోటి ఉంటే ఇంకో కోటి కావాలి అనుకోవడం అనేది మానవ నైజం. సినిమాల్లో కమెడియన్ గా చేసే వారు హీరోగా చేయాలి అనుకోవడం... క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చేసే నటి హీరోయిన్ అవ్వాలి అనుకోవడం చాలా కామన్ విషయం. కానీ నేను మాత్రం ఆశాజీవినే కానీ అత్యాశ జీవిని కాదు అన్నట్లుగా వ్యాఖ్యలు చేస్తోంది హాట్ బ్యూటీ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మ డు ప్రస్తుతం ఐటం సాంగ్స్ తో ఫుల్ బిజీగా ఉంది. ఈ మధ్య కాలంలో హిందీతో పాటు సౌత్ లో కూడా స్టార్ హీరోల సినిమాల్లో ఐటం సాంగ్ అనగానే ఎక్కువ శాతం ఈమె పేరే వినిపిస్తోంది. ఈ మధ్య కాలంలో తెలుగు లో వాల్తేరు వీరయ్య, ఏజెంట్, బ్రో మరియు స్కంద సినిమాల్లో తన ఐటం సాంగ్ తో సినిమాలో మాస్ ఎలిమెంట్స్ పెంచి ప్రేక్షకుల్లో ఉత్సాహంను నింపిన విషయం తెల్సిందే. కరీనా తాజాగా ఈ అమ్మడు ఒక ఇంట ర్వ్యూలో మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిం ది. ఈ మధ్య కాలంలో ఐటం సాం గ్స్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చు కోవడం తో కొందరు హీరోయిన్ గా తమ సినిమాల్లో నటించా ల్సిందిగా కోరుతూ నా వద్దకు వస్తున్నారు. ఇప్పటి వరకు నేను హీరోయిన్ గా నటించేందుకు ఏ ఒక్కరికి కూడా ఓకే చెప్పలేదు. నాకు హీరోయిన్ గా నటించే ఆసక్తి లేదు. ప్రస్తుతం ఐటం సాంగ్స్ ను స్టార్ హీరోల సినిమా ల్లో చేస్తున్నా ను. అదే హీరోయిన్ గా అయితే పెద్దగా ఫేమ్ లేని హీరోతో, చిన్న బ్యానర్ లో పెద్దగా గుర్తింపు లేని దర్శకుడితో వర్క్ చేయాల్సి ఉ ంటుంది. ఆ సినిమా లు ఎంత వర కు వర్కౌట్ అవుతాయో.. హీరోయిన్ గా ఎంత వరకు విజయాన్ని సొంతం చేసుకుని మరిన్ని ఆఫర్లు వస్తాయో తెలియదు. అందుకే హీరోయిన్ ఆఫర్లపై ఆసక్తి లేదు అంది. ఊర్వ శి రౌతేలా చాలా మెచ్యూర్డ్ గా ఆలో చించినట్లుగా అనిపిస్తోంది అంటూ చాలా మంది సినీ విశ్లేషకులు మరి యు ఆమె ఫాలోవర్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిజానికి హీరోయిన్ గా సినిమాలు చేయాలని అందరికీ ఉంటుంది. ఊర్వశి కి కూడా ఉండే ఉంటుంది. అయితే స్టార్ హీరోల సినిమాల్లో, పెద్ద బ్యాన ర్ లో అవకాశాలు వస్తే అప్పుడు తప్పకుండా ఓకే చెప్పే అవకాశం ఉంది... కాని చిన్న ప్రాజెక్ట్ ల్లో చేయాలని మాత్రం ఆమెకు లేదు. ఇది మంచి కెరీర్ ప్లానింగ్ అంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


## యూఎస్ లో "భగవంత్ కేసరి" రోర్..!




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా శ్రీలీల మరో ముఖ్య పాత్రలో నటించిన లేటెస్ట్ చిత్రమే "భగవంత్ కేసరి". మరి భారీ అంచనాలు నడుమ దసరా కానుకగా వచ్చిన ఈ చిత్రం అన్ని వర్గాల ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ ని అందుకోగా ఈ చిత్రం బలయ్ కెరీర్ లో మరో మంచి హిట్ గా టాక్ తెచ్చుకుంది. ఇక ఈ సినిమా ఇదే టాక్ తో సాలిడ్ వసూళ్లు కూడా నమోదు చేస్తున్నట్టుగా కూడా కన్ఫర్మ్ అయ్యింది. మరి ఈ చిత్రం యూఎస్ లో అయితే రోరింగ్ రెస్పాన్స్ ని ప్రీమియర్స్ కి అందుకోగా లేటెస్ట్ గా ఈ చిత్రం 6 లక్షల మార్క్ ని దాటేసి 1 మిలియన్ దిశగా అయితే దూసుకెళ్తుంది. దీనితో ఇది బాలయ్య కెరీర్ లో మరో సాలిడ్ ఓపెనింగ్ గా ఈ చిత్రంతో తాను అందుకున్నారు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహించారు.



## హిందీ రిలీజ్ ఆపుకున్న "సప్త సాగరాలు దాటి 2" టీం.!




రీసెంట్ గా కన్నడ సినిమా నుంచి వచ్చి మాంచి హిట్ అయ్యిన చిత్రాల్లో యంగ్ హీరో రక్షిత్ శెట్టి మరియు నటి రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటించిన బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చిత్రం "సప్త సాగరాలు దాటి" కూడా ఒకటి. మరి దర్శకుడు హేమంత్ రావు రెండు భాగాలుగా ప్లాన్ చేసిన ఈ చిత్రాన్ని అయితే మేకర్స్ మొదటి భాగంతో మంచి సక్సెస్ అందుకోగా తెలుగులో కూడా దానికి మంచి టాక్ వచ్చింది. ఇక ఇప్పుడు పార్ట్ 2 పై కూడా అఫీషియల్ అప్డేట్ రాగా దీనితో ఈ చిత్రాన్ని మేకర్స్ నవంబర్ 17న అయితే ఈ చిత్రం సౌత్ ఇండియా ముఖ్య భాషల్లో విడుదల చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. అయితే మొత్తం పాన్ ఇండియా భాషల్లో రిలీజ్ ఉండొచ్చు అనుకున్న ఈ చిత్రం హిందీ రిలీజ్ ప్లాన్ ని మేకర్స్ ఇప్పుడు మార్చుకున్నారు. అయితే హిందీలో మాత్రం ఈ సినిమా ఓటిటి వెర్షన్ కి రావచ్చని టాక్. ఇక ఈ చిత్రానికి చరణ్ రాజ్ సంగీతం అందించగా రక్షిత శెట్టి నిర్మాణం వహించాడు.

## కపూర్ ఇంట కోడలని కాదులేండి!



సీనియర్ బ్యూటీ కరీనా కపూర్ నవతరం నాయికలకు గట్టిపోటినిస్తూ దూసుకుపోతుంది. కొత్త తరం నటీమ ణులు ఎందరొచ్చినా! నాకెవరూ పోటీ అంటూ కెరీర్ లో అంతకంతకు శిఖరాల్ని తాకుతుంది. వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంది. దీపికా పొదుకొణే...రాణీ ముఖ ర్జీ..కత్రినా లాంటి భామలతో తగ్గాఫ్ వార్ ఉన్నా! నా స్ట్రాటజీ నాకుం దంటూ రేసులో ముందుకు దూసుకు పోతుంది. పెళ్లి చేసుకుని తల్లైనా కరీనా అందం ఇనుమెుత్తు కూడా తరిగిపోలేదని ఇప్పటికే ప్రూవ్ అయింది. వివాహం తర్వాత కథలపరంగా చాలా సెలక్టివ్ గా వెళ్తుంది. గ్లామర్ పాత్రలకంటే బాక్సాఫీస్ వద్ద సోలోగా నిలబడే ప్రయ త్నాలు గట్టిగానే చేస్తుంది. వెండితెర నుంచి ఓటీటీ వరకూ ఆ తరహా కంటెంట్ కే అధికా ప్రాధాన్యత ఇస్తుంది. మరి ఈ సీనియర్ బ్యూటీ ఇష్టపడే జూనియర్ నటి ఎవరు? అంటే ఠక్కున కరీనా అలియాభట్ పేరు చెప్పింది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో తన మనసులోమాట చెప్పేసింది కరీనా. 'నాకు నేటి కథానాయికల్లో అలియాభట్ అంటే చాలా ఇష్టం. తను మా ఇంటి అబ్బాయిని చేసుకుందని కాదు. నటిగా తను ఓ రేంజ్. అంతేకాదు. తను ఎంచుకునే పాత్రలు కూడా అద్భుతం. సినిమా సినిమాకీ నటిగా తన స్థాయిని పెంచుకుంటుంది. అలియా– రణ్బీర్ పెళ్లి చేసుకోకముందే నేను అలియా ఫ్యాన్ని. ఆ విషయం తనకు కూడా చెప్పాను. తనేమో నా ఫ్యాన్ని అని అందరికీ చెప్పుకుంటుంది. ఏదేమైనా ఆమెకు మంచి కెరీర్ ఉంది. రణ్బీర్ తనని ప్రోత్సహిస్తే వెండితెరపై అద్భుతాలు సృష్టించగల నటి అలియా' అని తెలిపింది కరీనా. నిజమే నేటి తరం భామల్లో అలియాభట్ గొప్ప నటిగా కీర్తింపబడుతుంది. అందుకే గంగూబాయికి ఉత్తమ నటిగా జాతీయ అవార్డు కైవసం చేసుకుంది. దేశం గర్వించదగ్గ దర్శకుడు రాజమౌళి ప్రతిష్టాత్మక చిత్రం ఆర్ ఆర్ ఆర్ లో సీతమ్మ పాత్రలో నటించే అరుదైన అవకాశం ఒడిసిపట్టుకుంది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.